VAJ AKAANDHRA VIJAYAWADA Regd. No. 376

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 29 1959 • బుధవారం [సంచిక 20

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టరు నెం 193

శంకుస్థాపన ఉత్సవాలలో దుబారా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

భారతీయ సాంకేతిక సంస్థ శంకుస్థాపన ఇటీవల బొంబాయిలో జరిగినపుడు ప్రభుత్వానికి 18,686 రూపాయలు ఖర్చు అయింది ఇంత దుబారా ఎందుకు చేయవలసి వచ్చిందని నేడు రాజ్యసభలో పెక్కుమంది సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు

తుంపాల చక్కెర ఫ్యాక్టరీ తరలింపు సమస్య

అందరి అభిప్రాయాలను దృష్టిలో తీసుకుంటామని లోక్‌సభలో మంత్రిహామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

విశాఖపట్నంలోని తుంపాల చక్కెర ఫ్యాక్టరీని తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురానికి తరలించాలని ఆందోళనలు చేసుకున్న విజ్ఞప్తి దృష్ట్యా, ఫ్యాక్టరీ తరలింపుసమస్యపై నిర్ణయం తీసుకునేముందు అందుకు సంబంధించిన వారందరి అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం దృష్టిలోకి తీసుకుంటుందని లోక్‌సభలో నేడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారికి ఆహార మంత్రి హామీయిచ్చారు

పేదలకు బంజరు భూములను పంచటం తక్షణ కర్తవ్యం

అఖిలభారత కిసాన్ మహాసభలో శ్రీ ఎ. కె. గోపాలన్ అధ్యక్షోపన్యాసం

బలమైన రైతు ఉద్యమాన్ని నిర్మించితేనే నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలు అమలు జరుగ గలవని ఉద్బోధ

మయూరం, ఏప్రిల్ 28

ప్రభుత్వాలు గనుక బంజరు భూములను పేదరైతులకూ, వ్యవసాయ కార్మికులకూ పంచిపెట్టకపోయినట్లయితే, వారంతట వారే దొరికిన బంజరుభూములను బలవంతంగా ఆక్రమించుకుని సాగుచేస్తారని నేడు అఖిలభారత కిసాన్ మహాసభలో అఖిల భారత కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఏ కె గోపాలన్ (యం. పి) అధ్యక్షోపన్యాసంలో రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు

16 వఅఖిలభారత కిసాన్ మహాసభ ముద్రాసురాష్ట్రంలో మయూరంలో ప్రారంభమైంది భూములనుండి రైతుల తొలగింపుకు వ్యతిరేకంగానూ, బంజరు భూముల పంపకంకొరకు యావద్భారతదేశంలో అఖిలభారత కిసాన్ సభ ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసిందిగా శ్రీ గోపాలన్ తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. అఖిల భారత కిసాన్ సంఘ సభ్యత్వం 15 లక్షలుండి అధికాహారోత్పత్తికీ, గ్రామీణ నిరుద్యోగ తగ్గుదలకూ భూమిపంపకం అత్యంతావశ్యకం అని చెప్పారు

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలు [illegible] ప్రస్తుతం ఈవిజయం మాత్రప్రాయంగా కాగితంపైన ఉన్నది భారత ప్రజల్లో అభివృద్ధికాముక వర్గాలన్నిటినీ ఐక్యపరచి, పాలకపార్టీఅయిన కాంగ్రెసులోనూ, బయటవున్న అభివృద్ధి నిరోధకులను ఒంటరిగాచేసి, ఐక్యపోరాటాన్ని దృఢనిశ్చయంతో సాగించినపుడే కిసాన్‌సభ ఘనవిజయాన్ని ఆచరణలోనికి తీసుకురాగల్గుతాయి అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా రాజకీయ, సిద్ధాంత ఉద్యమాలను కొనసాగించాలి రైతు జన బాహుళ్యంకు సంస్థను పటిష్టమైన సంస్థగా రూపొందించుకున్నప్పుడే పాలకవర్గ పార్టీ చెబుతున్న మాటలను, ఆ పార్టీ ఆచరణలో పెట్టేట్లు చేయగల్గుతామని శ్రీ గోపాలన్ చెప్పారు

సహకారవ్యవసాయంపై కాంగ్రెసు నిర్ణయానికి తన హృదయపూర్వక హర్షాన్ని ఆయన ప్రకటించారు పటిష్టమైన వ్యవసాయ పునర్నిర్మాణానికి, సంపూర్ణమైన భూ సంస్కరణలవలన జరపడం ప్రధానమైనదనిగోపాలన్ చెప్పారు ఈ సందర్భంలో ఆయన చైనాను ఉదహరించారు చైనాలో ప్రథమంగా భూసంస్కరణలను సంపూర్తిగా అమలు పర్చిన తర్వాతనే సహకార వ్యవసాయ ఉద్యమాన్ని ప్రారంభించారని చెప్పారు

దేశంలో ఆర్థిక సంక్షోభానికి చాలవరకు కారణం, కాంగ్రెసు ప్రభుత్వం భూసంస్కరణల నమలుపరచక పోవడమేనన్నారు 55-56 సంవత్సరంలో 6 కోట్ల 57 లక్షల 94 వేల టన్నుల ఆహార ధాన్యాలు పండితే, 57-58లో 6 కోట్ల 20 లక్షల 26 వేల టన్నుల మాత్రమే ఉత్పత్తి అయింది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లో మా 300 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్నాం అని చెప్పారు

వ్యవసాయ రంగంలో చైనా సాధించిన అద్భుత విజయాలతో, భారత దేశంలో తేలికగాఉన్న వ్యవసాయాభివృద్ధిని పోలుస్తూ ఆయన మాట్లాడారు చైనాలో వ్యవసాయాభివృద్ధికి మొత్తం పెట్టుబడుల్లో నూటికి పదిశాతంలకు శాస్త్ర తిక్కువగానే, వారి ప్రథమ ద్వితీయ ప్రణాళికల్లో కేటాయించడం జరిగిందన్నారు కాని భారత దేశంలో, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో నూటికి మూడైనా రెండు శాతంలు, ద్వితీయ ప్రణాళికలో నూటికి ముప్పైనాలుగు శాతంలు వ్యవసాయానికి కేటాయించడం జరిగిందన్నారు అయినా ఫలితం మాత్రం చాల తక్కువగా ఉంది శ్రీ గోపాలన్ చెప్పారు

[illegible] ఆర్థిక విధానంలో, ప్రస్తుతం ఈవిజయం మాత్రప్రాయంగా కాగితంపైన ఉన్నది భారత ప్రజల్లో అభివృద్ధికాముక వర్గాలన్నిటినీ ఐక్యపరచి, పాలకపార్టీఅయిన కాంగ్రెసులోనూ, బయటవున్న అభివృద్ధి నిరోధకులను ఒంటరిగాచేసి, ఐక్యపోరాటాన్ని దృఢనిశ్చయంతో సాగించినపుడే కిసాన్‌సభ ఘనవిజయాన్ని ఆచరణలోనికి తీసుకురాగల్గుతామని అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా రాజకీయ, సిద్ధాంత ఉద్యమాలను కొనసాగించాలి రైతు జన బాహుళ్యంకు సంస్థను పటిష్టమైన సంస్థగా రూపొందించుకున్నప్పుడే పాలకవర్గ పార్టీ చెబుతున్న మాటలను, ఆ పార్టీ ఆచరణలో పెట్టేట్లు చేయగల్గుతామని శ్రీ గోపాలన్ చెప్పారు

సహకారవ్యవసాయంపై కాంగ్రెసు నిర్ణయానికి తన హృదయపూర్వక హర్షాన్ని ఆయన ప్రకటించారు పటిష్టమైన వ్యవసాయ పునర్నిర్మాణానికి, సంపూర్ణమైన భూ సంస్కరణలవలన జరపడం ప్రధానమైనదనిగోపాలన్ చెప్పారు ఈ సందర్భంలో ఆయన చైనాను ఉదహరించారు చైనాలో ప్రథమంగా భూసంస్కరణలను సంపూర్తిగా అమలు పర్చిన తర్వాతనే సహకార వ్యవసాయ ఉద్యమాన్ని ప్రారంభించారని చెప్పారు

దేశంలో ఆర్థిక సంక్షోభానికి చాలవరకు కారణం, కాంగ్రెసు ప్రభుత్వం భూసంస్కరణల నమలుపరచక పోవడమేనన్నారు 55-56 సంవత్సరంలో 6 కోట్ల 57 లక్షల 94 వేల టన్నుల ఆహార ధాన్యాలు పండితే, 57-58లో 6 కోట్ల 20 లక్షల 26 వేల టన్నుల మాత్రమే ఉత్పత్తి అయింది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లో మా 300 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్నాం అని చెప్పారు

వ్యవసాయ రంగంలో చైనా సాధించిన అద్భుత విజయాలతో, భారత దేశంలో తేలికగాఉన్న వ్యవసాయాభివృద్ధిని పోలుస్తూ ఆయన మాట్లాడారు చైనాలో వ్యవసాయాభివృద్ధికి మొత్తం పెట్టుబడుల్లో నూటికి పదిశాతంలకు శాస్త్ర తిక్కువగానే, వారి ప్రథమ ద్వితీయ ప్రణాళికల్లో కేటాయించడం జరిగిందన్నారు కాని భారత దేశంలో, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో నూటికి మూడైనా రెండు శాతంలు, ద్వితీయ ప్రణాళికలో నూటికి ముప్పైనాలుగు శాతంలు వ్యవసాయానికి కేటాయించడం జరిగిందన్నారు అయినా ఫలితం మాత్రం చాల తక్కువగా ఉంది శ్రీ గోపాలన్ చెప్పారు

[illegible] ఆర్థిక విధానంలో, అధికాహారోత్పత్తి ఒక్క సాంకేతిక సమస్యపైనే ఆధారపడిలేదనీ, ఉత్పత్తికి రైతు బాహుళ్యాన్ని పెద్దఎత్తున సమీకరించడమనేది ప్రధాన సమస్య అనీ చెప్పారు.

శ్రీ గోపాలన్ భూసంస్కరణలకు మూడు సూత్రాల కార్యక్రమాన్ని సూచించారు

కౌలుదార్లకు భూమిపై సంపూర్ణ యాజమాన్యపు హక్కు

తోటలతోసహా, అన్ని భూమతాలకూ పరిమితిని విధించి మిగులు భూమిని తొలగింపబడిన రైతులకూ, వ్యవసాయ కార్మికులకూ, పేదరైతులకూ పంచడమూ

[illegible] భూములను వ్యవసాయ కార్మికులకూ, పేద రైతులకూ ఉచితంగా పంచిపెట్టడమూ

ఈసూత్రాలను చాటవేసి, ప్రభుత్వం మరే చర్యలు తీసుకున్నా అవి విఫలమవడమేకాక, పరిస్థితిని మరింత గందరగోళం చేస్తుందని ఆయన హెచ్చరించారు

వ్యవసాయం పరోక్షంగా వైద్యేటు వ్యాపార, పరిశ్రమలవల్ల నలిగిపోతూన్న తరుణంలో ప్రభుత్వం రైతులపైఎక్కువ పన్నుల భారం మోపడం జరుగుతోందని గోపాలన్ విమర్శించారు

దేశపునర్నిర్మాణం

జాతీయ పునర్నిర్మాణ కర్తవ్యంలో, కిసాన్‌సభ కార్యకర్తలు నిర్మాణయుత, సహకార పద్ధతిని ఇంకా ఎక్కువగా అవలంబించాలని గోపాలన్ చెప్పారు కిసాన్ సభ కార్యకర్తలు సాధ్యమైనంత వరకూ కమ్యూనిటీ ప్రాజెక్టు, వ్యవసాయశాఖ, సమాజ వికాసకేంద్రాలు, ఇర్రిగేషన్ శాఖల సహాయాన్ని పొందడమూ, ఆయా శాఖలకు తమ సహకారాన్ని అందజేయడమూ జరగాలన్నారు స్థానిక ఉద్యోగులు, కాంగ్రెసుప్రభుత్వాలు చూపుతున్న రాజకీయ విముఖతను, ఆయా శాఖల్లో జరుగుతున్న లంచగొండితనాన్ని, నిరంకుశ వైఖరులను కెల్లడిచేస్తూన్నపుడే అట్టి సహకారం ఫలప్రద మవుతుందన్నారు

జాతీయాభివృద్ధి కార్యక్రమాల త్వరిత నిర్వహణకై పరిపాలనలో సంస్కరణలు ప్రవేశపెట్టడం చాల అవసరం. పరిపాలనా యంత్రాన్ని వికేంద్రీకరణచేసి, పంచాయితీలకు, జిల్లాబోర్డులకు ఎక్కువ అధికారాలివ్వాలి బంజరు భూములను వ్యవసాయ కార్మికులకు పంచుతూన్నందుకూ, పరిపాలనా సంస్కరణలకై శ్రద్ధకనబరిచినందుకూ కేరళ ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు

వ్యవసాయ కార్మికుల సమస్య

దేశంలో విపరీతంగా దోపిడీకి గురి అవుతున్న వ్యవసాయ కార్మిక

(మిగతా 4 వ పేజీలో)

పోలెండు సహాయంపై ఢిల్లీలో సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

రాగినుల త్రవ్వకం విషయంలో పోలెండు చేసే సహాయపరికరాలను గురించి పోలెండు విశేషజ్ఞ బృందాల మంత్రిమండలి ఉపాధ్యక్షుడు, కేంద్ర గనుల మంత్రి శ్రీ మూలవ్యాతో చర్చించారు

ఒకే పరిశ్రమలో ఒకే కార్మిక సంఘం

కేరళ ఆర్థికమంత్రి అభిప్రాయం

త్రివేండ్రం, ఏప్రిల్ 27

ఒకే సంస్థలో, ఒకేరకమైన పరిశ్రమలో అనేక కార్మికసంఘాలు అవసరం మంచిది కాదని, అలా వుండడం ప్రభుత్వానికి, ఉద్యోగులకుకూడా హానికరమని కేరళ ఆర్థికమంత్రి శ్రీ అచ్యుత మీనన్ నిన్న యిక్కడ తెలియజేశారు

400 స్థానాల్లో సగం కమ్యూనిస్టుల వశం

గజ్వేల్ తాలూకాపంచాయితీ ఎన్నికలఫలితాలపై కమ్యూనిస్టునాయకులు శ్రీరామచంద్రారెడ్డిప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

గజ్వేల్ తాలూకా పంచాయితీ ఎన్నికలలో ఇంతవరకు ఫలితాలు ప్రకటించబడిన 400 స్థానాలలో దాదాపు సగంస్థానాలలో కమ్యూనిస్టుపార్టీ, పార్టీ సానుభూతిపరులు విజయం పొందారని కమ్యూనిస్టు నాయకులు ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ప్రకటించారు

ఈ సందర్భంలో శ్రీ రామచంద్రారెడ్డిగారు ఎన్నికలకు సంబంధించిన ఈ క్రిందివివరాలను తెలుపుకున్నారు 76 పంచాయితీ సమితుల్లో 464 స్థానాలకు ఎన్నికలు జరిగాయి వీటిల్లో 64 స్థానాలకు వేసిన నామినేషన్లు దాఖలు కాలేదు, లేదా త్రోసివేసబడ్డాయి ఇకపోతే, మిగిలిన 400 స్థానాల్లోను యింతవరకు 186 స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులే పోటీలేకుండా ఎన్నికైనారు ఈ గెలిచిన అభ్యర్థులంతా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి వుంటామని ప్రతిజ్ఞ చేశారు ఫలితంగానే వారు పార్టీ గుర్తుతో పోటీ చేశారు ఈ స్థానాలతోడు కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన 68 గురు స్వతంత్రులుకూడా పోటీ లేకుండా ఎన్నికైనారు అంటే ఇంతవరకూ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగాని, పార్టీ బలపరచిన వారుగాని మొత్తం 199 స్థానాలకు పోటీలేకుండా ఎన్నికైనారన్నమాట

పోతే 10 స్థానాలలో కమ్యూనిస్టులు బలపర్చిన అభ్యర్థులకు, కాంగ్రెసు బలపరిచిన అభ్యర్థులకు మధ్య పోటీవుంది

మరికొన్ని వివరాలు

కమ్యూనిస్టు పార్టీ ధర్మారెడ్డిపల్లి, బయారం, సింగటం, పిడిచేడు, మాడగండ్ల, మైలారం పంచాయితీలను కూడా గెల్చుకున్నది. ఈ పంచాయితీ లన్నింటికి ఏప్రిల్ 24 వ తేదీనే నామినేషన్లు దాఖలైనాయి ఈ ఆరు పంచాయితీలలోను మొత్తం 40 స్థానాలున్నాయి వీటిలో 31 స్థానాలను కమ్యూనిస్టుపార్టీ గెల్చుకున్నది మరో మూడు స్థానాల్లో కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన స్వతంత్రులు ఎన్నికైనట్లు ప్రకటించారు మరో రెండుస్థానాలకు అసలు నామినేషన్లు దాఖలు కాలేదు పోతే పిడిచేడు అనే గ్రామ పంచాయితీలో ఒక సీటుకు మాత్రం కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థులమధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది"

పరిస్థితి ఈవిధంగా వుంటే, తమ అభ్యర్థులనేవారి నెవర్నీ పోటీపెట్టలేని కాంగ్రెసువారు గెలిచినవారిలో 'తమవారని', పోటీచేసిఓడిపోయినవారు 'స్వంతత్రులని' (వీరికి వాస్తవానికి కాంగ్రెసుతో సంబంధం లేకపోయినా) చెప్పుకోడం సిగ్గుచేటని శ్రీ రామచంద్రారెడ్డిగారు తేల్చారు

గెలిచిన అభ్యర్థులను కాంగ్రెసు తొడుకు తొడుగడానికి కాంగ్రెసువారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇటువంటి నీతికి కాంగ్రెసువారు [illegible] అని ఆయన తెలిపారు

లాసాలో దొరకిన రహస్య పత్రాలు

టిబెటన్ తిరుగుబాటులో కాలింపాంగ్ పాత్రకు మరొక ప్రబల నిదర్శన

హాంకాంగ్, ఏప్రిల్ 28

టిబెట్‌లోని తిరుగుబాటుకు సంబంధించిన రెండు అతిరహస్య పత్రాలు లాసాలో చైనా సైనికాధికారులకు దొరికాయి టిబెటన్ తిరుగుబాటుకి కాలింపాంగ్ నిర్వహణ కేంద్రంగా ఉండేదన్న విషయాన్ని ఈ రహస్య పత్రాలు రుజువు చేస్తున్నాయని 'నవచైనా వార్తా సంస్థ' ప్రకటించింది

ఈ రెండు అతిరహస్య పత్రాలూ చైనా సైనికాధికారులకు కుంగ్ టెజిన్ అనే బౌద్ధ మఠంలో దొరికాయని నవచైనా వార్తా సంస్థ వివరించింది.

టిబెటన్ అభివృద్ధి నిరోధక ఉన్నత వర్గాలకు చెందినవారు, తిరుగుబాటు నిర్వహణను గురించి కాలింపాంగ్‌లోని ట్సిపాన్ పాగోబ్ బా వోంగ్ చియుజెడాన్ అనే తిరుగుబాటు నాయకునికి పంపిన పత్రాల నకళ్లిని అతను 1951 లోనే కాలింపాంగ్‌కి పోయి అక్కడ మకాం ఏర్పరచుకున్నాడు అక్కడ అతను పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులతోనూ, భారతదేశంలోని కొంతమంది దురాక్రమణ వాంఛాపరులతోనూ, మిలాఖతయి దేశద్రోహకర కార్యకలాపాలు సాగించాడని 'నవచైనా వార్తాసంస్థ' తెలిపింది

చౌ ఎన్ లై

చైనా ప్రధానిగా ఎన్నిక

పెకింగు, ఏప్రిల్ 27

చైనా రిపబ్లిక్ అధ్యక్షులుగా లియూ షావోచీ ఎన్నిక అయినప్పటినుండి ప్రధానమంత్రిగా తిరిగి చౌ-ఎన్-లైని నియమించారు ప్రధానమంత్రిగా చౌ-ఎన్-లై 1949 నుండి పనిచేస్తున్నారు సోవియట్ సేన్ షతీ మరి సుదాంగూంగ్-చిన్-లింగ్, సుప్రీంకోర్టు అధ్యక్షుడు టుంగ్-పై-పూ లను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు

మావో సే టుంగ్ వయసు 65 సంవత్సరాలు ఆయన ఇకముందుకూడా చైనాకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులుగా ఉంటారు పార్టీ పంథాను రూపొందించడంలోను, సిద్ధాంతకృషిలోను తమ దృష్టిని కేంద్రీకరిస్తారు

ఉపాధ్యక్షులుగా ఎన్నికలోబడిన టుంగ్-పై-పూ చైనాకమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఒకరు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం తనిఖీ

రష్యా కొత్త ప్రతిపాదన

జెనీవా, ఏప్రిల్ 27

అణ్వస్త్ర పరీక్షల నిషేధం అమలు [illegible] గురించి [illegible] ప్రతినిధి జనిబా సమావేశంలో నేడు ప్రతిపాదన చేశారు కొన్ని మాసాలుగా సోవియట్, అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు అణ్వస్త్రపరీక్షల నిలుపుదల విషయమై జెనీవాలో సమావేశ మవుతూన్న విషయం పాఠకులకు విదితమే

అణ్వస్త్ర పరీక్షల నిషేధం పక్షమంగా ఆందోళన జరుగుతున్నదీ దేశదేశ తనిఖీ చేసేందుకు, అనుమతి ఇవ్వాలని ఆయా దేశాలకు ఏటేటా జరుపబడుతున్న పర్యటనల సంఖ్యను నిర్ణయించాల్సిన దని సోవియట్ ప్రతిపాదన ఈ తనిఖీ పర్యటనలు సోవియట్, అమెరికా, బ్రిటన్ దేశాలు మూడింటిలోనూ జరగాలని కూడా సోవియట్ ప్రతినిధి సెమ్యాన్ జారాప్కిన్ ప్రతిపాదించారు

అణ్వస్త్రపరీక్ష జరిగినట్లుఅనుమానం కలిగితే, వెంటనే తనిఖీదళాలు అక్కడికి వెళ్ళాలని పశ్చిమ రాజ్యాలు ఇంతవరకు చేస్తున్న ప్రతిపాదనను తోసిపుచ్చాడు. సోవియట్ కొత్త ప్రతిపాదనవల్ల ఈ ఉద్దేశం కూడా నెరవేరగలదని జారాప్కిన్ చేటి సమావేశంలో అన్నారు అంతేకాకుండా తనిఖీ దళాలు ఆ నిర్ణీత సంఖ్య ప్రకారం ఎప్పుడయినా రాగల అవకాశం ఉంటుంది కాబట్టి, చాటుమాటుగా అణ్వస్త్ర పరీక్షలు సాగించాలన్న ఉబలాటాన్ని కూడా ఈ ఏర్పాటు అరికట్టగల దన్నారు

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ మొన్ననే ఈ సూచనను బ్రిటిష్ కోవర్, మాక్మిలన్‌లకు పంపారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై అంగీకారం కుదరడానికి ఈ ప్రతిపాదన ఎంతైనా దోహదకరం కాగలదని జారాప్కిన్ తన ప్రసంగంలో తేల్చారు

భారత ప్రభుత్వ వైఖరి

టిబెటన్ తిరుగుబాటుదార్లకు అనుకూలమని ఇండొనేషియా పత్రిక విమర్శ

జకార్తా, ఏప్రిల్ 28

"చైనా ప్రజా రిపబ్లిక్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోకుండానే టిబెటన్ వ్యవహారాలలో జోక్యం కల్పించుకో యత్నించడం భారతదేశానికే గాదు, తదితర దేశాలకు కూడ చాల క్లిష్టమైన సమస్య" అని, టిబెట్ వ్యవహారాల్లో జోక్యం కలుగచేసుకోవడం కాంగ్రెసు మహాసభ నిర్ణయాలకు విరుద్ధమేనని "మెర్దెకా" అనే ఇండొనేషియా పత్రిక వ్రాసింది

"టిబెటు వ్యవహారాలలో మునిగి తేలుతున్న భారతదేశం"అన్న సంపాదకీయంలో ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది. టిబెట్ తిరుగుబాటు సమస్యలో భారత ప్రభుత్వం మునిగి తేలుతోంది

తుదకు నేపాల్ లాంటి చిన్న దేశం కూడా టిబెట్ తిరుగుబాటులో పాలిక కాదలచుకోలేదు అందుచేత చైనాతో [illegible] ప్రపంచంలోని అన్ని దేశాలూ ఢిల్లీపై దృష్టిని సారించి పరిస్థితుల్ని జాగ్రత్తగా తిలకిస్తున్నాయి

"అబ్జర్వర్" అనే మరో పత్రిక సంపాదకీయం వ్రాస్తూ, టిబెటు సమస్యపై చైనా ఆంతరంగికవ్యవహారమని భారత అధికారవర్గాలు అంగీకరించినప్పటికీ, మొత్తంమీద భారత ప్రభుత్వం మాత్రం తిరుగుబాటుదార్లకే వత్తాసు యిస్తోందని వ్రాసింది

ఆర్లగడ్డ వర్తకుల రాయబారం

రీజినల్ ఇనస్పెక్టరుపద్దకు

విజయవాడ, ఏప్రిల్ 28

కర్నూలుజిల్లా ఆర్లగడ్డ పంచాయితీ బోర్డువారు ఇటీవల పెంచిన అంగళ్ళ లైసెన్సు రుసుముల విషయమై, ఆర్లగడ్డ వ్యాపారసంఘం తరుపున శ్రీ టి బాలసుబ్బయ్య, శ్రీ పోన రాంరెడ్డిగార్లు నిన్న విజయవాడలో లోకల్ బోర్డు రీజినల్ ఇనస్పెక్టర్ గారిని కలుసుకొని చర్చించారు

ఇనస్పెక్టరుగారు సావధానంగా విని త్వరలో తాను ఆర్లగడ్డకువచ్చి ఈ సమస్యలన్నిటిని పరిష్కారంచేస్తానన్నారు

"భారత-చైనాల మైత్రికి భంగం కలిగే ఏమాటా పలుకరాదు"

ఉభయ దేశాలమధ్య స్నేహం ఎంతో అవసరమని లోక్‌సభలో ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

యుగయుగాలుగా శాంతియుతంగా మెలుగుతున్న ఇరుగుపొరుగు దేశాలైన, ఆసియాలోని రెండు మహాదేశాలైన భారత-చైనాల మధ్య ద్వేషభావాలు ఏర్పడితే అంతకంటే విషాదకరమైన విషయం మరొకటి వుండదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో టిబెట్ సమస్యపై ప్రకటనచేస్తూ అన్నారు.

ఈ ఉభయదేశాలమధ్యగల స్నేహభావం చాల ముఖ్యమైన సమస్య సంబంధాలకు విఘాతం కలిగించే అందువల్లనే ఈ సమస్యను ఏ చర్యజరపరాదనీ, ఏ మాటా పలుకరాదనీ శ్రీ నెహ్రూ అన్నారు ఆసియాలో శాంతికి, ప్రపంచంలో సుస్థిర శాంతికీ భారత చైనా దేశాల మధ్య స్నేహ సంబంధాలు వుండటం అత్యంత ముఖ్యమని కూడా ఆయన అన్నారు.

పంచశీలామాగానీ, చైనా రాయబార కార్యాలయానికి సంబంధించిన వారుగానీ వచ్చి దలైలామాను కలుసుకొని మాట్లాడవచ్చునని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

టిబెట్ సమస్యపైపరమమైనభావము ఉపయోగించే భాషణి కొన్నిచోట్ల కనిపించుతున్నదనీ, అది ఏ మాత్రం మంచిది కాదని మందలించారు

"ప్రచ్ఛన్న యుద్ధానికి సంబంధించిన భావము ఉపయోగించవద్దని శ్రీ నెహ్రూ భారతప్రజలకు, పత్రికలకు విజ్ఞప్తిచేశారు అసామాన్యమైనదీ, ఉద్రేకాలు రేచ్చగొట్టే పద్ధతిలోనూ చర్చించదగినసమస్య కాదనీ శ్రీ నెహ్రూ అన్నారు ఆసియాలో శాంతికీ, ప్రపంచంలో సుస్థిర శాంతికీ భారత చైనా దేశాల మధ్య స్నేహ సంబంధాలు వుండటం అత్యంత ముఖ్యమని కూడా ఆయన అన్నారు.

టిబెట్ సమస్యపైపరమమైనభావము ఉపయోగించే భాషణి కొన్నిచోట్ల కనిపించుతున్నదనీ, అది ఏ మాత్రం మంచిది కాదని మందలించారు

"ప్రచ్ఛన్న యుద్ధానికి సంబంధించిన భావము ఉపయోగించవద్దని శ్రీ నెహ్రూ భారతప్రజలకు, పత్రికలకు విజ్ఞప్తిచేశారు అసామాన్యమైనదీ, ఉద్రేకాలు రేచ్చగొట్టే పద్ధతిలోనూ చర్చించదగినసమస్య

ఈ సమస్యను గురించి మాట్లాడేటప్పుడూ, వ్రాసేటప్పుడు కొంత జాగ్రత్త వహించాలని ప్రజలకు పత్రికలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను"

మావోపట్ల అమర్యాద ప్రవర్తనకు విచారం

చైనా అధ్యక్షుడైన మావో ఫోటోకు బొంబాయిలోని కొంతమంది ప్రదర్శకులు మసిపూసి అవమానపరచినందుకు ప్రధాని నెహ్రూ తన విచారాన్ని వ్యక్తపరిచారు

చైనా రాజ్యాధికారిపట్ల వారు చాల అమర్యాదకరంగా ప్రవర్తించారు ఈ పనిని ఎవరో కొద్దిమంది చేశారు కాని ఉద్రేకంలో కొట్టుకొనిపోయి మనం తప్పుపని చేయకుండా జాగ్రత్తపడాలి అని శ్రీ నెహ్రూ అన్నారు

టిబెట్ సంఘటనలపట్ల తీవ్ర వ్యాకులతంగా తీవ్రమైన నిరసనభావం వ్యక్త

(మిగతా 4 వ పేజీలో)

భారత ప్రదర్శనశాలలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఢిల్లీలో "1958 భారతప్రదర్శన" శాలలో నిన్న సంభవించిన అగ్నిప్రమాద కారణంగా, 5 లక్షల రూపాయల ప్రభుత్వ ఆస్తికి నష్టం కల్గిందని కేంద్ర వ్యాపారమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రమాదకారణంపై దర్యాప్తు జరుపడానికి ఢిల్లీ అడిషనల్ జిల్లామేజిస్ట్రేటును నియమించారని మంత్రిచెప్పారు

ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినమణి పత్రికల నిలుపుదల

సిబ్బంది సమ్మె కారణంగా

మద్రాసు, ఏప్రిల్ 28

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూపుకు చెందిన ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, దినమణి పత్రికలు - నేటి ఉదయం వెలువడలేదు

ఈ పత్రికలలోని వివిధ శాఖలకు చెందిన 700 మంది సిబ్బంది నిన్న సాయంత్రం నుండి సమ్మె ప్రారంభించటమే ఇందుకు కారణం

ఈ సమ్మె కాలనిర్ణయం లేకుండా జరుగుతుందని మద్రాసు పాత్రికేయుల సంఘం ప్రకటించింది

'ఆంధ్ర ప్రభ' దిన వార పత్రికలను విజయవాడలోని ఒక కొత్త కంపెనీకి అమ్మివేయటం పత్రికా యాజమాని గోయంకా సిబ్బందికి తెలియజేయటం, తమకు న్యాయంగా రావలసిన సౌకర్యాలను ఎగవేసేందుకే యజమాని ఈ చర్యకు పాల్పడాడని ప్రకటించి సిబ్బంది అంతా సమ్మెనోటీసు ఇవ్వటం పాఠకులకు విదితమే

సైగాన్‌లో తరచు న్యూచ్ఛక్తి నష్టాలు చెడిపోవటానికి కారణం యంత్రాల లోపమని ప్రభుత్వం ప్రకటించింది

EMPLOYMENT FOR S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE

పరిశ్రమలలో ఒక మూడు మాసాలు శిక్షణ నిమిత్తం దరఖాస్తులు కోరబడుచున్నవి మద్రాస్, హైద్రాబాద్, విజయవాడ తిరుచినాపల్లి, మధురైలలో ప్రత్యక్ష సహాయంపొందుచున్న పరిశ్రమలలో చక్కటి ఉద్యోగం

మధ్యతరగతి యువతీయువకులకు సువకాశం టీచర్ గురూస్థానాలంటి ప్రభుత్వ పుద్యోగాలకంటె మేలైనవి శిక్షణ మద్రాస్ విజయవాడ మధురైలలో యివ్వబడును దరఖాస్తు ప్రాస్పెక్టసులకు ఒక రూపాయి మనియార్డరుద్వారాగాని లేక హాండ్‌రైనాని చెల్లించి పొందవచ్చును మనియార్డరు కూపనులో మీ పేరు విలాసంస్పష్టంగా వ్రాయవలెను మీకు ఇంగ్లీషు లేక తెలుగు ప్రాస్పెక్టస్‌లో ఏది కావాలో వ్రాయాలి Principal Madras College Of Engineering, 79, Swaminaiken Street Chintadripet, Madras 2 వారికి అప్లయి చేయండి

వికారి నామ సంవత్సర
దాంద్రమాన చైత్రమాసం
బహుళ సప్తమి రా 7-52
ఉత్తరాషాఢ రా 9-8

విశాలాంధ్ర

బుధవారం 29-4-1959

పార్టీ స్వార్థం అంటే?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మహాసభను ప్రారంభిస్తూ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి కమ్యూనిస్టుపార్టీ స్వార్థంకోసం పని చేస్తోందని ఆరోపించారు. దేశంకోసం, ప్రజల ప్రయోజనాలకోసం పాటుబడుతున్నది ఒక్క కాంగ్రెసేనని నొక్కి వక్కాణించారు ఈ మాటలకు అర్థమేమిటో ఆమె విప్పిచెప్పలేదు వాటి వెనకగల వాస్తవమేమిటో వివరించనూ లేదు

స్వార్థానికంటూ ఏ పార్టీ ఏర్పడదు. ఏదో ఒకరూపంలో ప్రజలకు ఆకర్షణీయంగా వుండే విధానాలను, కార్యక్రమాలను ప్రకటిస్తూండటం దాదాపు అన్నిపార్టీ కూ పరిపాటే ఆచరణను గీటురాయిగా పెట్టుకుంటేనేగాని ఎవరి డెమొక్రాటిక్ ఎంత వరకో తేలదు

పార్టీ స్వార్థపరమైనది గావాలంటే ఆ పార్టీలో స్వార్థపరులు జాస్తిగా వుండుండాలి స్వార్థాన్ని సంతృప్తిపరచకలిగిన అధికారం ఆ పార్టీ చేతికి వచ్చియుండాలి చేతనున్న అధికారాన్ని దుర్వినియోగం చేసి ఇతరులకు నష్టం కలిగించే విధంగా తమ పార్టీ వారికి, ఇతర పార్టీ కు వ్యతిరేకంగా తమ పక్షానికి ఎక్కువ లబ్ధిపాయాలు కలిగించే విధంగా చేపట్టి యుండాలి.

ఈ అవలక్షణాలన్నీ కేంద్రీకరించబడివున్నాయి కాంగ్రెసులో. అందుకే ఆశించినంతగా యీ పదహేండేండ్లలో దేశం అభివృద్ధిని సాధించలేకపోయింది ఆశించిన సర్వోదయం అసుల్లోకి రాలేదు ఆమోదించిన సోషలిస్టు సమాజ నిర్మాణానికి నాంది ప్రస్తావనే లేదు. మొదటి ప్రణాళికలో తలపెట్టిన సంస్కరణలు రెండవ ప్రణాళికకు వాయిదా వేయబడ్డాయి రెండవ ప్రణాళిక ఆశయాల్లోనే అనేక కత్తిరింపులు పడగా, చట్టరూపం దాల్చినవి సహితం కాగితం మీదే వుండిపోతున్నాయి సర్వోదయవాదులు విసుగెత్తిపోయారు. అనేక మంది కాంగ్రెసు వాదులలో ఆశయ సంకల్పం క్షీణించింది సేవా నిరతి సన్నగిల్లింది.

మంత్రుల నియామకంలో, అభ్యర్థులను నిర్ణయించడంలో పదవీ వ్యామోహం తాండవ మాడుతోంది పదవులకోసం ఉద్యోగాలకోసం, కంట్రాక్టుల కోసం, పర్మిట్లకోసం, రాజకీయ బాధితులపేట భూములకోసం ఎగబడడం జాస్తిఅయిపోయింది ఇందువల్లనే కాంగ్రెసుపార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చలేక పోతోంది.

మహాసభకు అధ్యక్షత వహించిన అల్లూరి సత్యనారాయణరాజుగారు బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పరచినవిరంకుశప్రభుత్వయంత్రాన్ని మార్చుకోలేకపోయామని చెప్పారు ఆ తప్పు కాంగ్రెసుదే పైగా యీ కాంగ్రెసు నాయకులే చీటికీ మాటికీ జోక్యం కలిగించుకొని స్వార్థపరులను వెంటేసుకొని వారికి అనుకూలమైన ఆర్డర్లు వేయించడం నిత్యకృత్యం అయింది ఈ అనుచిత జోక్యమే నేడు విచ్చలవిడిగా పరిపాలిస్తోంది

కాగా నాగపూర్ కాంగ్రెసు మహాసభలో వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టి కార్యక్రమం యీ సంవత్సరమే పూర్తి కావాలన్నారు అందుకు అనుగుణంగా కదలడంలేదు కాంగ్రెసు ప్రభుత్వాలు ఆహారధాన్యాల టోకు వ్యాపారం రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టాలని నాగపూరు కాంగ్రెసు మహాసభ నిర్ణయించింది కాని దాన్ని అమలుజరిపిన కాంగ్రెసు ప్రభుత్వంలేదు. అవినీతి పోవాలని ఖమ్మం కాంగ్రెసు మహాసభలో చాలామంది ఉపన్యసించారు కాని కాంగ్రెసు సభ్యత్వాన్ని చేర్చడంలోనూ, కాంగ్రెసు ఎన్నికలు జరుపుకోవడంలోనూ అవినీతి,అక్రమాలు అపారంగా జరుగుతున్న విషయం లోకవిదితం. అందువల్లనే దేశమంతటా దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ విధానాలమీద విభేదాలకంటె ముఠాతగాదాలతో కాంగ్రెసు నిర్మాణం మూర్తీభవించింది.

అందువల్లనే పదేళ్లు ప్రధాన మంత్రిగా వున్న పండిత నెహ్రూకే అనుకున్న పనులు నెరవేరడంలేదని విసుగు జనించింది తాను పదవినుండి విరమిస్తానని ఆయన హెచ్చరించారు కొందరు దాన్ని 'షాక్ ట్రీట్‌మెంటు' అన్నారు కాంగ్రెస్‌లో ఏర్పడిన స్వార్థాన్ని కడిగివేయడానికి అదీ పని చేయలేదు విసుగుతోనే శ్రీఢేబర్ అధ్యక్ష పదవినుండి విరమించుకున్నారు కొత్తగావచ్చిన అధ్యక్షురాలు ఇప్పటికే రెండుమూడు హెచ్చరికలు చేశారు తీర్మానాలను అమలు జరపడానికి ఇష్టంలేని వారు కాంగ్రెసును విడిచిపెట్టి పోవచ్చన్నారు. అవినీతిపరులపై వారెంత పెద్ద పదవిలోనున్నా శిక్షణాచర్యతీసుకుంటామన్నారు. ఆవిధంగా కాంగ్రెసును బాగుచేయలేకపోతే తామే కాంగ్రెసును వదలిపోతామని చెప్పారు ఈ ప్రకటనలు సహితం విసుగునూ, నిస్పృహనూ వెల్లడిస్తున్నవే అనేక 'షాక్ ట్రీట్‌మెంటులను' అధిగమించి కాంగ్రెసు పాలకుల్లో స్వార్థం నిలిచింది

అటువంటి కాంగ్రెసుకు అధ్యక్షత వహించిన శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసే సోషలిజం తెస్తుందంటే నమ్మశక్యంగాదు కాంగ్రెస్ పాలకులు మాత్రమేదేశప్రయోజనాలను, ప్రజల శ్రేయస్సునూ దృష్టిలో పెట్టుకున్నారంటే హాస్యాస్పదంగా వుంటుంది కూడా. పైగా అద్దాలమేడలో కూర్చున్న విషయాన్ని మరచి, కమ్యూనిస్టుపార్టీ స్వార్థంకోసం పని చేస్తున్నదని ఒకరాయి వేయడం అధ్యక్షురాలికి తగదు

హైద్రాబాద్ హిందీ ప్రచారసభ విద్వాన్ పరీక్ష ఫలితాలు

హైద్రాబాదు, ఏప్రిల్ 27

ఫిబ్రవరి 1959 లో జరిగిన హిందీ విద్వాన్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారి రిజిస్టరు నంబర్లను ఈ దిగువ యిస్తున్నాం

రెండవ తరగతి

2 4 6 9 12 20 27 28 32 51 52 58 59 60 61 62 63 64 65 66 69

అభివృద్ధినిరోధక వర్గాలకు భువనగిరిబ్లాక్ ఆఫీసర్ మద్దతు

రాష్ట్ర ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 28

పంచాయితీ ఎన్నికల్లో స్థానిక జమీందారీ అభివృద్ధి నిరోధక ముఠాకు మద్దతు నివ్వడమేగాక, జమీందార్లు నిలబెట్టిన అభ్యర్థులకువ్యతిరేకంగా ప్రజల్ని త్రిప్పుకోటానికిగాను ప్రభుత్వయంత్రాంగాన్ని వినియోగిస్తున్న భువనగిరి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరైన శ్రీ రమణారెడ్డిగారిపై కఠినచర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి భువనగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది

గత కొలది రోజులుగా ఈ ఆఫీసరుగారు తన పనినంతా కట్టిపెట్టి వూళ్ళన్నీ తిరిగి జమీందార్ల తరఫున ప్రచారం చేసిపెడుతున్నారు

శ్రీ రమణారెడ్డి లంచగొండితనం వివరాలన్నింటినీ లోగడ తాలూకా కాంగ్రెసు కమిటీతోసహా అన్ని పార్టీలవారు పేర్కొని రాష్ట్ర ప్రభుత్వానికొక మెమొరాండం సమర్పించి, దానిపై ప్రభుత్వం విచారణ జరపవలసిందిగా కోరడంకూడా జరిగిందని తాలూకా కమ్యూనిస్టుపార్టీ తన ప్రకటనలో పేర్కొన్నది కానిఇంతవరకూ ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోలేదుకుకు విచారాన్ని ప్రకటిస్తూ, ఈ విషయమై తక్షణ చర్య అవసరమని ఆ ప్రకటనలో మరోసారి హెచ్చరించింది

సాంకేతిక త్రైపాక్షిక సంఘ సమావేశం

హైద్రాబాద్, ఏప్రిల్ 28

రాంచీ (బీహార్)లో జరిగిన కేంద్ర సాంకేతిక త్రైపాక్షిక సంఘ సమావేశానికి హాజరయిన ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డిగారు నిన్ననే తిరిగియిక్కడికి చేరుకున్నారు సిమెంటు పరిశ్రమ బాగోగుల్ని గూర్చి చర్చించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఈ సంఘాన్ని నియమించింది.

త్రైపాక్షిక సమావేశానికి భారత ప్రభుత్వ పరిశ్రమల ప్రధాన సలహాదారుడు అధ్యక్షత వహించారు బీహార్, బొంబాయి, ఆంధ్ర పరిశ్రమల ప్రధాన నిర్వాహకోద్యోగులు, యజమానుల, కార్మికుల ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు

సమావేశంవారు ఫ్యాక్టరీ చట్టంలోని నిర్దిష్టమైన అంశాలపై ఒప్పందానికొచ్చారు సిమెంటు పరిశ్రమ కార్మికుల ఆరోగ్యం నిమిత్తం ఈ ఒప్పందంలో కొన్ని చర్యలు సూచించారు

సమావేశానంతరం త్రైపాక్షిక సంఘ సభ్యులంతా భిలాయి సిమెంటు ఫ్యాక్టరీని సందర్శించారు

శ్రీ సత్యనారాయణరెడ్డిగారు రూర్కెలా, తాతానగర్ ఉక్కు కర్మాగారం, భర్గపూర్‌లోనిసాంకేతిక విద్యా సంస్థను కూడా సందర్శించివచ్చారు (ని వి)

కేరళకు కేంద్ర బియ్యం

వచ్చే నాల్గుమాసాలకు 50 వేల టన్నులు సప్లయి

తిరువనంతపురం, ఏప్రిల్ 27

వచ్చే నాలుగు మాసాలకు కేరళకు కేంద్రప్రభుత్వం 50 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించినట్లు నేడిక్కడ అధికార పూర్వక ప్రకటన వెలువడింది

మే నెలారంభంనుండి ఈబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం చౌకడిపోలద్వారా ప్రజలకు సప్లయి చేయనిశ్చయించింది

చౌకడిపోలద్వారా ఈ బియ్యాన్ని పంపకం చేయడంద్వారాను, వచ్చే మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉప్పుడు బియ్యం లభించనున్నందువల్ల నేడు మార్కెట్‌లోవున్న బియ్యం ధరల్ని తగ్గించడానికి తోడ్పడవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనలో వుంది

విజయనగరం టౌన్ కమ్యూనిస్టు సమితి ఆదర్శం

రాష్ట్ర కోటాను పంపడంలో

హైద్రాబాద్, ఏప్రిల్ 27

అయిదు లక్షల రూపాయలు పార్టీ నిధి సేకరించాలని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ పిలుపునందుకొని చేస్తున్న వసూళ్ళలో కేంద్ర కార్యాలయానికి పంపాల్సిన వాటా కూడా కొంత వుంటుంది

ఈ సందర్భంలో విజయనగరం పట్టణ పార్టీ సమితి 50 రూపాయలను కేంద్ర కార్యాలయ వాటా నిధిగా పంపడం ద్వారా ఇతర యూనిట్లకు ఆదర్శంగా నిలబడిందని యిక్కడ ప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యాలయానికి అందిన వార్త తెలుపుతోంది.

అలాగే ఇతర యూనిట్లు కూడా తమ కోటాలను మనియార్డరు ద్వారా పంపవలసిందిగా ప్రదేశ్ సమితి కార్యాలయం నుండి ఒకప్రకటన వెలువడింది (ని వి)

టిబెట్‌కి దలైలామా తిరిగి వస్తారన్న ఆశాభావం

'ఏపుల్స్ డైలీ' ప్రకటన

పెకింగ్, ఏప్రిల్ 27

"దలైలామాను నిర్బంధించి ఎత్తుకుపోయినవారిపట్ల కాకుండా, దలైలామా పట్లనే నిజంగా సానుభూతి ఉన్నవారు, టిబెట్‌లోని చైనా సేనాధిపతికి రాసిన జాబులో ఆయన వ్యక్తం చేసిన వాంఛను నెరవేర్చుకొనగలిగేలా ఆయనకు తోడ్పడాలి" అని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్ డైలీ' నేడు రాసింది

టిబెట్‌లోని చైనా సేనాధిపతికి రాసిన జాబులు రాసినమాట నిజమేనని దలైలామా ఒప్పుకోకడం, దలైలామా తిరుగుబాటుదారుల నిర్బంధానికి గురిఅయారని చైనా ప్రభుత్వం మొదటినుండీ చేస్తూన్న ప్రకటనల యాథార్థ్యాన్ని రుజువుచేసిందని, 'పీపుల్స్ డైలీ' మరొకసారి తెలిపింది

(తిరుగుబాటు దారులు తన్ను నిర్బంధించి తనకు ప్రమాదం తెచ్చిపెడుతున్నారనీ, పరిస్థితులను చక్కబరచడానికి తాను స్వేచ్ఛకల్గేలా పాటుపడతానని దలైలామా రాసిన జాబుల్లో తెలిపిన విషయం పాఠకులకునిదితమే)

'పీపుల్స్ డైలీ' ఇంకా ఇలా రాసింది

"దలైలామాను టిబెట్ రాజకీయ రంగం నుండి పూర్తిగా తొలగించాలన్న పట్టుదల ఆయనను ఎత్తుకుపోయిన వారికి ఆపట్టుదలను బలపరచే ధోరణి భారతదేశంలోని వారికీ, లేకుండా ఉన్నట్లయితే, దలైలామా తనప్రమేయమేమీ లేకుండా తిరిగి రాగలడనే దృఢవిశ్వాసం మాకున్నది"

టిబెట్ విషయంలో చైనావారిపట్టుదల నీచంగా చిత్రిస్తూ భారతదేశంలోని పత్రికలు ప్రచురించిన రెండు వ్యంగ్యచిత్రాలను 'పీపుల్స్ డైలీ' పునర్ముద్రించి,"ఇది చైనా రిపబ్లిక్ చైనీస్, చైనా నాయకులపైన నీచ ప్రచారం తప్ప మరేమీకాదు" అని ఖండించింది

టిబెట్ ప్రాంతంలో ఖంబా తిరుగుబాటుదారులు పాల్గొంటున్నట్లు తెలిపే ఫోటోలను కూడా 'పీపుల్స్ డైలీ' ఈ సంచికలోనే ప్రచురించింది

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల విజయాలు

20 పంచాయితీలలో 116 స్థానాలకు పోటీ లేకుండా ఎన్నిక

(విశాలాంధ్ర విశేషం)

హైద్రాబాద్, ఏప్రిల్ 28

నల్లగొండజిల్లాలోని రామన్నపేట తాలూకాలో జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో 20 పంచాయితీలలో 116 గురు కమ్యూనిస్టు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి

ఇదిగాక, మరో పది గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ 65 స్థానాలలో 38 స్థానాలను పోటీలేకుండా గెల్చుకుంది

పంచాయితీ ఎన్నికల్లో స్థానికాధికారులు ఏ విధంగా జోక్యం కల్గించుకుంటున్నదీ, కాంగ్రెసు అభ్యర్థులకు బాహాటంగా ఎలా పద్దతునిస్తున్నదీ రామన్నపేట తాలూకాకు సనసభ్యులు శ్రీ కె రామచంద్రారెడ్డిగారు నేడొక ప్రకటనలో తెలియజేశారు కమ్యూనిస్టులకు ఓట్లువేస్తే రాబోవు పరిస్థితుల్ని దృష్టిలో వుంచుకోవలసిందిగా ఈ అధికారులు స్థానిక ప్రజల్ని భయపెడుతున్నట్లు వారా ప్రకటనలో తెలిపారు పేదప్రజలు సాగు చేసుకుంటున్న బంచరాయి భూముల్ని లాక్కుంటామని వారు బాహాటంగా బెదిరిస్తున్నారు అలాగే కమ్యూనిస్టులు గెల్చినచోట్లల్లా అభివృద్ధి పనులు అరులు జరుపబోమని, కాంగ్రెసు పంచాయితీ అన్న గ్రామాలకుమాత్రమే సౌకర్యాలు లభ్యమవుతాయని కూడా వారు బాహాటంగా ప్రచారం సాగిస్తున్నారు

రామన్నపేట తాలూకాలో 17 గ్రామాలలోని పంచాయితీలలో అన్ని స్థానాలను కాంగ్రెసువారు, వారు బలపర్చినవారే గెల్చుకున్నట్లు ఇటీవల ఒక స్థానిక దినపత్రికలోప్రచురితమైన వార్తను శ్రీరెడ్డిగారుఖండిస్తూ అది నిరాధారమైనవార్త అని తెలిపారు ఫలితాలు ప్రకటింపబడ్డ 17 గ్రామాలలోనూ కమ్యూనిస్టుపార్టీకి 7 గ్రామాలలో మెజారిటీ స్థానాలు దక్కాయనీ, పోతే మిగతా గ్రామాలలో కాంగ్రెసు, కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతుందని ఆయన చెప్పారు

పంజాబ్ ముఖ్యమంత్రి వాగ్దానభంగ వైఖరి

చండీఘర్, ఏప్రిల్ 26

అభివృద్ధిపన్ను వ్యతిరేక ఉద్యమ సందర్భంలో తామేమీ హామీ నివ్వలేదని పంజాబు ముఖ్యమంత్రి కైరాన్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు దర్బారాసింగ్‌లు ప్రకటిస్తున్నారు ఈ ఉద్యమంవలన ఏర్పడిన ఉద్రిక్తతను తొలగించేందుకు పంజాబు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను శ్రీ అజయ్‌ఘోష్‌కు తాను వివరించానని ముఖ్యమంత్రి కైరాన్ అంగీకరిస్తూ చేసిన ప్రకటనను రాజకీయ పరిశీలకులు గుర్తించకపోలేదు.

చండీఘర్‌లో మార్చి పన్నెండున శ్రీదర్బారాసింగ్ శ్రీ అజయ్‌ఘోష్‌తో రెండుగంటలు మాట్లాడినపుడు, అభివృద్ధిపన్ను యంపై అనేక విషయాలు చర్చించిన సంగతిని, దర్బారా సింగ్ చెప్పటం మానివేస్తున్నారు ఇదిగాక, అభివృద్ధి పన్నును తగ్గిస్తామని తామన్న మాట నిజమేనని వారిద్దరూ అంగీకరించారు ఈ ప్రకటనలబట్టి, వారు కొన్ని నిర్దిష్టహామీలిచ్చి ఉంటారనీ, ఆ హామీలనుండి ఇప్పుడు వారు వెనుకడుగు వేస్తున్నారనీ ఇక్కడ చాలమంది భావిస్తున్నారు

యమునా నగర్‌లో ఏప్రిల్ ఇరవై తొమ్మిదిన జరుగు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో, కొంతమంది కాంగ్రెసువారు అభివృద్ధి పన్నుపట్ల స్వయం చర్చకు తీసుకువస్తారని విశ్వసనీయంగా తెలుస్తోంది

రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానభంగ విధానంపైనా, ముఖ్యంగా ముఖ్యమంత్రి కైరాన్ చేసిన వాగ్దానాలన్నిటినీ భంగపర్చివేయడంకూడా కమ్యూనిస్టుపార్టీ తన ఆందోళనను వ్యక్తపర్చింది ముఖ్యమంత్రి కైరాన్ ఈమధ్య కమ్యూనిస్టుపార్టీ, కిసాన్‌సభ, తుజన బాహుళ్యంపైనా ఒక ప్రకటిం చారని కమ్యూనిస్టుపార్టీ ప్రకటనలో ఉంది (ఎ ఎ పి)

పాక్ ఆక్రమిత కాశ్మీర్ 'అధ్యక్షుడు'

కరాచీ, ఏప్రిల్ 27

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతానికి 'అధ్యక్షుడు'గా కె ఖాన్ తుర్కీదని ముస్లిమ్ మహాసభ కార్యకర్తలు వారు నేడు ఎన్నుకున్నారు ఈయన గతంలో పాకిస్థాన్ రాయబారిగా ఉండేవారు

వైద్యులకు ప్రొఫెసర్ హాల్డేన్ సలహా

హైద్రాబాద్, ఏప్రిల్ 27

సుప్రసిద్ధ ప్రపంచ శాస్త్రవేత్త, భారత గణాంక సంస్థలో రిసెర్చి ప్రొఫెసర్‌గావున్న జె బి ఎస్ హాల్డేన్‌కు నిన్న సాయంత్రం యిక్కడ భారత వైద్య సంఘం వారు ఘన స్వాగత మిచ్చారు

వైద్యసంఘానికి చెందిన డాక్టరు గోపాలకృష్ణ ప్రొఫెసర్ హాల్డేను వివిధరంగాలలో - జీవశాస్త్రం గణితశాస్త్రం వరకు ఆయనకున్న బహుముఖ పరిజ్ఞానానికి నివాళులర్పించారు హాల్డేన్‌లో మానవతా దృక్పథం కూడాఎన్నదగినదిగా వుందన్నారు

ఇందుకు ఉచితరీతిని సమాధానమిస్తూ ప్రొఫెసర్ హాల్డేన్, వృక్షజీవితాన్ని, ప్రాచీన భారతీయులు ఘనవిజయాలను సాధించిన పద్ధతుల్ని బాగా అధ్యయనం చేయాలని వైద్యులకు సలహా యిచ్చారు ఫలితంగా ప్రాచీనులకు బలేవారు కూడా రోగ నిర్ణయంలో నిష్ణాతులే కాకుండా కుంచి విద్యా క్రమంగల వారకులవుతారన్నారు

ఈ సమావేశాన్ని భారత వైద్య సంఘం హైద్రాబాద్ శాఖ అధ్యక్షుడు ఏర్పాటు చేశారు (ఎ ఎ)

చైనా వ్యతిరేక ప్రదర్శనలపై ఖండన

బొంబాయి, ఏప్రిల్ 28

బొంబాయి నివాసి శ్రీ టి యస్ హిర్జే 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 27 ఏప్రిల్ పత్రికలో ఈ క్రింది లేఖ వ్రాశారు

విదేశ రాయబార కార్యాలయాల ముందు కమ్యూనిస్టు వ్యతిరేకులుగాని, మరెవ్వరైనాగాని ప్రదర్శనలు చేసే చర్యలను ఖండించవలసిందే ఈ దేశంలో తమ జాతీయ భావాలు గౌరవింపబడతాయనీ, వ్యక్తికి సంపూర్ణరక్షణ ఉంటుందనీ, ఖచ్చితమైన అవగాహనతో రాయబార కార్యాలయ సిబ్బంది ఈ దేశంలో తమ కార్యకలాపాలను సాగించుకో గలిగి ఉండాలి

చైనా రాయబార కార్యాలయం ముందు ఏప్రిల్ ఇరవై తారీఖున సోషలిస్టులు చేసిన ప్రదర్శన సోషలిస్టులకుగాని, బొంబాయి ప్రభుత్వానికిగాని ఘనతను చేకూర్చదు రాయబార కార్యాలయపు ప్రహరీ గోడకు మావ్-సే-టుంగ్ చిత్రపటం ఒకటి తగిలించి ప్రదర్శకులు కుళ్ళిన కోడిగ్రుడ్లతోనూ, టమాటోలతోనూ కొట్టినట్లుగా పత్రికల్లో వార్త వచ్చింది. చట్టంప్రకారం ఈ చర్య నేరం రాయబార కార్యాలయ సిబ్బందికి రక్షణయివ్వడమే తమవిధిగా చేయవలసిన పోలీసులు ఆ నేరాన్ని ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకునే బదులు వారిపై చర్య తీసుకుని వుండవలసింది. (యస్ టి నాయుడు)

ఉప్పలంచ పంచాయితీకి పోటీలేకుండా కమ్యూనిస్టుల ఎన్నిక

రామానుజపురం, ఏప్రిల్ 24

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా ఉప్పలంచ పంచాయితీ బోర్డుకుపోటీలేకుండాకమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికైనారు సభ్యుల పేర్లు శ్రీయుతులు జి కృష్ణపతిరెడ్డి, వట్టి నర్సయ్య, భూపతి నర్సయ్య, పోగుల వెంకటేశం, హనుమంతు, యేరుగు రామయ్యగారు నూరవరంలో గూడా 4 సీట్లకు పోటీలేకుండా కమ్యూనిస్టులు ఎన్నికయ్యారు

కైకలూరు

కైకలూరులో శ్రీ కె అప్పారావు యం యల్ ఏ గారి అధ్యక్షతన 13వ తేదీన లలితకళా సమితి యేర్పాటు అయింది రాత్రి హైస్కూలు వార్షికోత్సవ సందర్భమున లలితకళా సమితి అధ్యర్యమున శ్రీ కూచిపూడి వారి బృందాలచే నృత్యప్రదర్శనము జరుగనున్నదని తెలియజేస్తున్నాము

ధాన్యం ధరలను అదుపులో పెట్టడాన్ని సోషలిస్టులు సూచన

పార్టీ జాతీయ మహాసభ తీర్మానం

కాశీ, ఏప్రిల్ 26

రెండోపంట వచ్చేలోగా ఆహార ధాన్యాల ధర రూపాయికి ఒక అణా, లేక నూటికి పదహారు వంతులకంటె పెరగకుండా వుండే విధానాన్ని ప్రభుత్వం అమలుజరపాలని ఇక్కడ సమావేశమైన పార్టీ జాతీయ మహాసభ వారు సోషలిస్టు సూచించారు

వాడకం వస్తువును అమ్మేధర ఏ పరిస్థితులలోనూ గిట్టుబాటుధరకు ఒకటిన్నర రెట్టుకు మించకూడదన్నారు

ధరల సమస్యనై సోషలిస్టుపార్టీకి, ఇతర పార్టీలతో ఐక్యసంఘటనను ఏర్పాటు చేసే ఉద్దేశం లేదని తీర్మానంలో పేర్కొన్నారు అయితే వివిధ ప్రాంతాలలో చిన్నవ్యాపారులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ధరలకమిటీలను ఏర్పాటుచేయదలచుకున్నారు

1960 పూర్వార్థంలో దేశమంతటా సహాయ నిరాకరణ ఉద్యమం లేదదీ నేనిమిత్తం తగు చర్యలు తీసుకోవాలని సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీని అదేశిస్తూ మరొక తీర్మానం చేశారు

పార్టీ ప్రభావ కోర్కలైన ధరల విధానం, లాభసాటికాని వ్యవసాయంపై భూమి శిస్తు రద్దు, జీవన భృతి, పౌరహక్కులపై ఆధారంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని కదుపాలని తీర్మానం వివరించింది

సహాయనిరాకరణ ఉద్యమానికి తాము ఏ పరిస్థితులలో దిగకలసి వచ్చిందో పార్టీ మహాసభవారు వివరించారు ప్రభుత్వ ఆర్థిక విధానాలు, పంచవర్ష ప్రణాళికల ప్రజలలో దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని పెంచాయని, ప్రణాళికల ఆర్థిక భారాన్ని జాతీయాదాయం మోసినప్పటికి, కొద్దిమంది మాత్రమే లాభాలు పంచుకొంటున్నారని తీర్మానంలో పేర్కొన్నారు

ప్రయివేటుగా కాని, ప్రభుత్వ విషయంలోగాని అన్నిరకాలైన ఆదాయాలకు పరిమితి పెట్టాలని, ఐశ్వర్యాలకు, భిక్షతకు పెట్టిఖర్చులను తగ్గించుకోవాలని పేర్కొని తీర్మానంలో పేర్కొన్నారు

మొత్తం సభాభాగంలో నూటికి 85 మందిగావున్న నిమ్నజాతుల వారు కీలక పదవులను ఆధిక్యించినప్పుడే సమాజంలో పెద్ద మార్పు సాధ్యమవుతుందనే అభిప్రాయం సమావేశంవారు వెలిబుచ్చారు

ఐక్ 'ఆశాభంగం'

కృశ్చేవ్ జవాబువిషయంలో

వాషింగ్టన్, ఏప్రిల్ 27

గాలిలో ముప్పదిమైళ్ళు కన్నా తక్కువ ఎత్తున జరిగే అణ్వస్త్రపరీక్షలను మాత్రం నిషేధిస్తే ప్రస్తుతానికి చాలన్న అమెరికా ప్రతిపాదనను సోవియట్ అంగీకరించనందుకు ఐసెన్‌హోవర్ నేడు 'ఆశాభంగాన్ని' తెలిపారు కొత్త విదేశాంగమంత్రి క్రిస్టియన్ హెర్టర్‌తో సంప్రతించిన లనువాత ఐసెన్‌హోవర్ ఈ ప్రకటన కారు

అణ్వస్త్ర పరీక్షల నిలా పరిమితం చేస్తే ప్రయోజనం లేదనీ, ముప్పదిమైళ్ళకన్నా ఎత్తునా, భూగర్భంలోనూ సముద్రగర్భంలోనూ జరిగే అణ్వస్త్ర పరీక్షలు కూడా కొనసాగి మానవునికి ప్రమాదకరంగానే వుంటాయి కాబట్టి ఎట్టి మినహాయింపులూ లేకుండా అణ్వస్త్రపరీక్షల నన్నిటినీ పూర్తిగా నిషేధించాలనీ కృశ్చేవ్ సప్రవారంనాడు ఐసెన్‌హోవర్‌కి జాబు రాశారు

ఐసెన్‌హోవర్ సూచన వెంటనే ఆచరణ సాధ్యమనీ, అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా నిషేధించాలన్న అమెరికా ఉద్దేశానికి ఇది ప్రతిబింబమనీ కూడా నేటి ఐ ప్రకటనలో పేర్కొన్నారు

అయితే సంపూర్ణ నిషేధాన్ని జయప్రదంచేయగల అజమాయిషీ ఏర్పాట్లకు సోవియట్ ఇంతవరకు అంగీకరించకపోవడమే ఆ ఒప్పందపడక ఇంతవరకు జరక్కుండా ఉండడానికి కారణమని ఐసెన్‌హోవర్ పత్రికాశాఖ ప్రతినిధి జేమ్స్ హాగర్టీ అభిప్రాయపడ్డారు

భారత విమానశాఖాధిపతి ముఖర్జీ ఇండోనేషియా పర్యటనకు బయలుదేరారు.

కత్తిరింపులు

చైనాపట్ల వ్యతిరేకత కూడదు

దలైలామాకు భారతదేశం స్వాగతం ఇచ్చినంత మాత్రాన చైనాపట్ల భారత ప్రజలలో వ్యతిరేకత ఉన్నదని భావించరాదని, అట్టివ్యతిరేకతను రెచ్చగొట్టాలని యత్నిస్తున్న ప్రసోషలిస్టు పార్టీ నైఖరి అతి ప్రమాదకరమని తెలియజేస్తూ లక్నోనుండి వెలువడే హెరాల్డు పత్రిక ఏప్రిల్ 24 వ తేదీ సంచికలో ఒక సంపాదకీయం వ్రాసింది. అందులోని కొన్ని భాగాలు దిగువ యిస్తున్నాం.

"చైనా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం పెట్టుకునే ఉద్దేశం భారత ప్రభుత్వానికి లేదని ప్రధాని నెహ్రూ అనేక సందర్భాలలో స్పష్టంచేశారు 1954 ఒప్పందానికి పునాదిఅయిన స్వపరిపాలనాధికారం టిబెట్‌కు ఉండకలేననిమాత్రమే భారతప్రభుత్వవాంఛ

దలైలామాకు భారత దేశంలో ఇవ్వబడిన స్వాగతం, పెకింగుకు కోపం తెప్పించినట్లున్నది అయితే ఒక విషయం స్పష్టం చేయాల ఈ స్వాగతాన్ని మాని భారత ప్రజలలో చైనా వ్యతిరేకభావాలు వ్యాపించినట్లు భావించరాదు పూర్వదినాలలో దలైలామాకు గల ప్రత్యేక హోదా ఆయన టిబెట్ ప్రభుత్వానికి అధ్యక్షుడు అనే భావమున్నది ముస్సూరీకివెళ్ళి తిరిగివచ్చిన దలైలామాకు స్వాగతం ఇచ్చిన ప్రజలలోచాలా మందికి చైనా పట్ల ఎట్టి వ్యతిరేకతలేదు రాజకీయ ఆశ్రయాన్ని అవకాశంగా తీసుకొని చైనాకు వ్యతిరేకంగా రాజకీయ కార్యక్రమాలు సాగించరాదని భారత ప్రభుత్వం దలైలామాకు ఆయన బృందానికి స్పష్టం చేసింది. చైనాతో భారతదేశం పూర్తి స్నేహసంబంధాలను కొనసాగించాలని కోరుకున్నది

భారతదేశంలోని కొన్ని పార్టీలు, కొందరు వ్యక్తులు టిబెట్ ఘటనల నవకాశంగా తీసుకొని, చైనాపై దుష్ప్రచారంచేయాలని, భారత-చైనా సత్సంబంధాలను చెడగొట్టాలని వాంఛిస్తున్నమాట నిజం. టిబెట్ ఘటనల వాస్తవ స్వరూపాన్ని ఇప్పటికీ ఇంకా తెలుసుకోలేకపోతున్నది. టిబెట్ పై భారతదేశానికి గల సార్వభౌమత్వం, లామాల పద్ధతిపట్ల మతనిరసంకుశత్వం, అభివృద్ధి నిరోధకత్వంపట్ల,సామ్యవాదానికి పతనం చెందకుండే టిబెటుకు 'స్వాతంత్ర్యం' అ

తాపీ, వడ్రం-కూలిరేట్లు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 21

తాడేపల్లిగూడెం తాపీ - వడ్రం పని వారల సమావేశం శ్రీ సున్నపట్ల అప్పారావుగారి అధ్యక్షతను నిన్న యిక్కడ జరిగింది. సమావేశానికి సుమారు 150 మంది పనివారలు వచ్చారు.

మే స్త్రీకి రు 3-4-0, వర్కరుకు రు 2-12-0 కూలి ఉండాలని తీర్మానించారు. తాపీ, వడ్రం పనివారలకు న్యాయమైన కూలిరేటు ఇప్పించాలని పట్టణగృహ నిర్మాతలందర్ని కోరుతూ విజ్ఞప్తి చేశారు.

సంఘాధ్యక్షులు శ్రీ సున్నపట్ల అప్పారావుగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ కెల్లా సోమన్నగారిని, కార్యదర్శిగా శ్రీ కోరాడ గోపాలంగారిని మరొక 24 గుర్ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అనంతపురం

శ్రీ సాయిబాబా జన్మదినోత్సవం యిటీవల జిల్లా కలెక్టరు శ్రీ యస్. ఆర్. రామమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆదివారావుగారు వార్షిక నివేదికను సమర్పించారు. తరువాత వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

రేడియో

గురువారం ఏప్రిల్ 30

విజయవాడ

ఉదయం 6-30 సుభోదయం, 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తి రంజని, 7-0 తెలుగు వార్తలు, 7-15 దోమాడ చిట్టి అబ్బాయి నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, మధ్యాహ్నం 12-30 దోమాడ చిట్టి అబ్బాయి నాదస్వరం, 1-0 కార్మికులకు, 1-30 సుమధుర సంగీత్, 1-50 తెలుగు వార్తలు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 రాష్ట్ర పరిపాలనా విషయాలు చర్చ (హైద్రాబాద్ ఎ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే); 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే), 8-40 గాత్రసంగీతం, 9-30 కృష్ణవేణీ మణిమేఖల (రూపకము), 10-30 సమాప్తి

హైద్రాబాద్ - బి

ఉదయం 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం 12-30 టి జి పద్య నాటకం 1-0 కార్మికులకు, 2-10 శాస్త్రీయసంగీతం; సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-30 విజయవాడవలె, 9-15 లలిత సంగీతం (విజయవాడ నుండి రిలే), 9-30 విజయవాడవలె, 10-30 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 28

[ముఖ్యమైనవి సం॥ 1 వరకు]

బంగారం ధరలు

నేలమి	తోలా	125 0 0
మూస		124 8 0
నగరము		80 0 0
కండి	100 తులములు	202 0 0
	తులము	2 1 0

ధాన్యం ధరలు

24 నెంబరు	క	29 0 0
కంకసన్నాలు		27 0 0
12 నెంబరు		26 8 0
అక్కర్లు		25 8 0
తునుకు		25 8 0

బియ్యం ధరలు

24 నెంబరు	క	69 0 0
కంకసన్నాలు		64 0 0
12 నెంబరు		63 0 0
అక్కర్లు		59 0 0
తునుకు		60 0 0

అపరాల ధరలు

మినుములు 240 తూ		58 0 0
కందులు		56 0 0
పల్లిపప్పులు		60 0 0
పచ్చిపెసలు 280		60 0 0
పచ్చిపెసలు (మెట్టది)		58 0 0
శెనగలు తేలాలి		46 0 0
,, (పంజాబ్)		34 8 0
ధనియాలు 26 కుంచాలు		53 0 0
ఉలవలు		42 0 0
ఆముదాలు		44 0 0
పంచదార (పుయ్యూరు)		111 8 0
కొబ్బరికాయ 1000 దబ్బా		87 4 0
వెల్లుల్లి మణుగు		9 8 0
చెక్కర మణుగు	5-0-0	8 12 0
మిర్చి ,,	17-0-0	23 0 0
నీరుల్లి ,,		1 10 0
చింతపండు ,,	7-0-0	11 8 0
నువ్వులనూనె ,,		35 8 0
తేనె తేనెపట్టు 177 తూ		
జగ్గయ్యపేట		66 8 0
కోదాడ		67 8 0
నూనె మణుగు		18 14 0
కేజీ 160 తూనులు		23 0 0
కొబ్బరికాయలు 1000 మద్రాసు		216/-
ఆంధ్ర		284 0 0
పంచదార 100		93 8 0
తిలో ఫార్వర్డ్		86 8 0
తవుడు		12 0 0
		13 0 0

ఎగువకాలువ-గండికోట ప్రాజెక్టులను మూడవ ప్రణాళిక ఆఖరుకు నిర్మించాలి

కేంద్రం చిన్నచూపుకు, దాన్ని ఆమోదించిన రాష్ట్రప్రభుత్వ చర్యకు కడపజిల్లా ప్రాజెక్టుల మహాసభ తీవ్ర అసంతృప్తి

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 26

తుంగభద్ర ఎగువకాల్వ - గండికోట ప్రాజెక్టులను మూడవ ప్రణాళిక ఆఖరుకు నిర్మించి, కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమను రక్షించాలనీ, ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వపు అన్యాయ వైఖరికీ, దాన్ని ఆమోదించిన రాష్ట్రప్రభుత్వి చర్యకూ, తీవ్ర అసంతృప్తిని ప్రకటిస్తూ కడపజిల్లా తుంగభద్ర ఎగువకాల్వ - గండికోట ప్రాజెక్టుల మహాసభ తీర్మానించింది

ఏప్రిల్ 22 వ తేదీన కడపజిల్లా రైతుసంఘం ఆధ్వర్యాన తుంగభద్ర ఎగువకాల్వ-గండికోటప్రాజెక్టులమహాసభ యిక్కడ జరిగింది. ఈమహాసభకు జిల్లాలోని వివిధ తాలూకాల నుండి వేలాదిగురుబందలమంది ప్రతినిధులు హాజరైయ్యారు. శాసనసభ్యులు శ్రీ ఆర్ చంద్రఓబులరెడ్డిగారు (స్వతంత్రి) ఈ మహాసభకు అధ్యక్షత వహించారు.

పార్లమెంటుసభ్యులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు, జమ్మలమడుగు శాసన సభ్యులు శ్రీ కుందా రామయ్యగారు, జిల్లా రైతుసంఘ అధ్యక్షులు, శాసన మండలిసభ్యులు శ్రీ వై ఈశ్వరరెడ్డి గారు, జిల్లాకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు ఉపన్యసించారు.

అధ్యక్షులు శ్రీ చంద్ర ఓబుల రెడ్డిగారు ప్రసంగిస్తూ తుంగభద్ర, గండికోట ప్రాజెక్టుల పుట్టుపూర్వోత్తరాలన్నీ వివరించి ప్రస్తుత దుస్థితికి విచారిస్తూ, దీన్ని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మాట్లాడుతూ యిలా అన్నారు

తుంగభద్ర ఎగువకాల్వకోసం యింకా ఆందోళన చేయవలసి రావడం చాలా దురదృష్టకరము. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, కడపజిల్లా అంతటా తిరిగి తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి తాము కంకణము కట్టుకొన్నామని, అయితే కమ్యూనిస్టు నాయకులు నాగిరెడ్డిగారు, తదితరులు యిందుకు అడ్డుపడుతున్నారని, వీరందరిని ఎన్నికలలో ఓడించాలని మాపై అన్యాయమైన ఆరోపణలతో ప్రచారంచేశారు

తుంగభద్ర ఎగువకాల్వకు ఈదుర్గతి పట్టడానికి ఎవరు కారణమో, నేటికైనా ప్రజలు అర్థం చేసుకొనగలుగుతున్నారు

ప్రస్తుతము బళ్ళారి, అనంతపురము జిల్లాలో త్రవ్వ బడుతున్న కాల్వలు, మొదటి దశకు అనువుగా రెండువేల క్యూసెక్కుల నీరు పారేందుకు మాత్రమే వుద్దేశించబడినవి. నాల్గువేల క్యూసెక్కుల ప్రవాహానికి తగినట్లు కాలువ నిర్మాణం వుండాలి

ఒక వైపున కేంద్ర ప్రభుత్వము కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తూ మన ఎగువ కాల్వకు ఎగనాం పెడుతూవుంటే మన ముఖ్య మంత్రిగారు రాష్ట్ర ప్రయోజనాలకు ముఖ్యంగా, క్షామపీడిత ప్రాంతమైన మన రాయలసీమ ప్రజలకు ప్రాణావసరమైన ఎగువ కాల్వకోసం పోరాడకుండా, అలా పోరాడేవారిని నిందించుతున్నారు.

నేటికైనా మీజిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు కలసి, ఈసమస్యపై సమిష్టిఆందోళన సాగించడం చాలా సంతోషకరమైన విషయం. ఈ ఉద్యమాన్ని యింకా తీవ్రతరంచేసి, వేలాది సంతకాలతో మహజర్లు, టెలిగ్రాములు ప్రకటనలు, రాయబారాలు వగైరా అన్ని పద్ధతులతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై తీవ్ర వత్తిడితేవాలి. స్వయితోముఖంగా ఉద్యమము ముందుకు సాగితే, తప్పకుండా ఎగువ కాల్వను సాధించుకోగలం. కరువు కాటకాలనుండి శాశ్వతముగా విముక్తి చెందగలం. అందుకోసము మన మందరము కలసి ముందుకు సాగాలని మనవిచేస్తూ ఉపన్యాసాన్ని ముగించారు

తర్వాత జమ్మలమడుగు శాసన సభ్యులు శ్రీ కుందారామయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు

ఇటీవల జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలు, అన్ని వర్గాల ప్రజల ఐక్య ఆందోళన సాగిస్తేనే తప్ప ఎగువ కాల్వను సాధించుకోలేము. కాంగ్రెస్, కమ్యూనిస్టు విభేదాలకు అతీతంగా ఈ మహాసభ జరుగుతున్నందుకు ఎంతో సంతోషంగా వుంది. ఇదే పద్ధతుల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోతారని ఆశిస్తున్నాను

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు మహాసభలో ఈ క్రింది తీర్మానమును ప్రవేశపెట్టారు

తీర్మానం

తుంగభద్ర ఎగువకాల్వ - గండికోట ప్రాజెక్టులు పూర్వం అంచనాలకంటే మేరకు గాకపోయినా 1956 సంవత్సరంలో రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినప్పుడు, జిల్లా రైతాంగము ఎంతో సంతోషించింది

ఆనాటి నుండి కేంద్ర ప్రభుత్వం, దానికితోడు రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును చూసి, రైతాంగం కలవరంచెంది తీవ్ర భయాందోళనలను చెందుతున్నది

కేంద్రప్రభుత్వం ఈ స్కీములను ప్రణాళికలో చేర్చే సమయంలో ఖర్చులకుగాను రు 8 కోట్లు కేటాయించినప్పుడే దాని అయిష్టత బయటపడింది. దీని ఫలితంగానే, పులివెందుల బ్రాంచి రద్దుకావటం, దేవలవారిగాళ్లను విభాగంకావటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వీటిని కూడా అంగీకరించింది. ఫలితంగా కేంద్రం ఒప్పుకొన్న మొదటదశలో కడపజిల్లా పూర్తిగా ఎగిరిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఇంత నిర్దాక్షిణ్యంగాను, అక్రమముగాను ప్రవర్తిస్తున్నందుకు ఈ మహాసభ తీవ్ర అసంతృప్తిని, ఆవేదనను తెలియజేస్తున్నది. ఈఅన్యాయాన్ని ధైర్యంగా ప్రతిఘటించవలసి, దారుణమైన అపచారానికి ఒడిగట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యకుకూడ ఈ మహాసభ విచారం తెలియజేస్తున్నది

పులివెందుల బ్రాంచి కాల్వను రద్దు చేయకుండాను, గండికోట ప్రాజెక్టులో తక్కింపు లేకుండాను, మొత్తం ఎగువకాల్వ స్కీమును అంగీకరించి, పూర్తిగా శాంక్షన్ చేసి మూడవపంచవర్ష ప్రణాళికలోనే పూర్తిచేయాలని, కడప, అనంతపురం జిల్లాలలో ఒకేదఫా పని మొదలుపెట్టాలని ఈ మహాసభ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నది

జిల్లాప్రజల జీవన్మరణ సమస్యగా పరిణమించిన ఈస్కీమును సాధించుకొనేందుకు న్యాయంగా, నిర్మాణయోగ్యంగా పట్టుదలతో కడవరకు నిలబడి కృషి చేయాలని ఈమహాసభ జిల్లా రైతాంగానికి, ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది"

తీర్మానాన్ని శ్రీ గజ్జల మల్లారెడ్డి గారు విపులీకరించారు

జిల్లాలోని అన్ని రాజకీయపార్టీల వారితో కూడిన ఈ క్రింది కమిటీని నిర్మిస్తూ తీర్మానించారు

అధ్యక్షులు శ్రీ పి. బసిరెడ్డి, యం యల్ ఏ గారు, ఉపాధ్యక్షులు శ్రీ కుందా రామయ్య యం యల్ ఏ, శ్రీ ఆర్ చంద్రఓబులరెడ్డి యం యల్ ఏ, గార్లు, కార్యదర్శి శ్రీ వై ఈశ్వరరెడ్డి, సభ్యులు శ్రీయుతులు నీలంగం శివారెడ్డి, గజ్జల మల్లారెడ్డి, వంకట సుబ్బారెడ్డి, యం బి నారపరెడ్డి, పి. సంజీవరెడ్డి, రావుల మునిరెడ్డి, సి బాలిరెడ్డి, జి వంకటరామిరెడ్డి, కమలాపురం కొండారెడ్డి, సి వి కొండారెడ్డి గారలు

బహిరంగ సభ

ఆ సాయంత్రము గొప్పబహిరంగసభ జరిగింది. శ్రీ ఆర్. చంద్రఓబులరెడ్డి యం. యల్ ఏ గారు అధ్యక్షత వహించారు. 8 వేల మంది ప్రజలు హాజరయ్యారు

ఈ సభలో శ్రీ నాగిరెడ్డి, శ్రీ కుందా రామయ్య, శ్రీ వై ఈశ్వరరెడ్డి, శ్రీ గజ్జల మల్లారెడ్డిగార్లు ఉపన్యసించారు

రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉసేన్ బాబుగళ్ళమువారిచే జరిగాయి

అగ్ని ప్రమాదం

బోడబండ, ఏప్రిల్ 26

నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా బోడబండ గ్రామంలో ఏప్రిల్ 20 వ మధ్యాహ్నం 70 యిండ్లు కాలిపోయాయి. గడ్డివాములు మేకలు, పెందలగు జంతువులు, 10 వేల రూపాయల కొక్కెం తగులబడ్డాయి. మొత్తం నష్టం, ఎనూరు రు 60, 70 వేల వరకు వుంటుంది. గ్రామస్థులకు కట్టుబట్టలు దప్ప మరేమి మిగలలేదు

ఈ విషయాన్ని విచారించుటకు ఆ సాయంత్రం ఉదయగిరి తహశీల్దారుగారు తనిఖీకివచ్చారు. 70 యిండ్లు కాలిపోగా 48 యిండ్లుమాత్రమే కాలిపోయినట్లు రిపోర్టుచేశారు. మిగతా 22 యిండ్లు పూరుల కొట్టాలని, రిపోర్టు చేయుటకు తిరస్కరించారు

అబ్బవరమాదవల్లి గ్రామయువజనుల ఏప్రిల్ 21 న శ్రీ కనపర్తి ప్రసాద్ గారి అధ్యక్షతను సమాజిక మ్ గ్రామ యువజన సాంస్కృతిక మండలిని స్థాపించుకొన్నారు. దీనితో పాటు గ్రామ యువజనసంఘాన్ని కూడా స్థాపించుకున్నారు

ములుగు పోలీసు ఇన్‌స్పెక్టర్ దౌర్జన్యాలు

ములుగు, ఏప్రిల్ 27

వరంగల్ జిల్లా ములుగు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు Xగారాజుగారి దౌర్జన్యాలు మితిమీరి పోతున్నవి

21 తేదీన రామనరసయ్యగారి కూల్ డ్రింకుల షాపుకు సబిన్ స్పెక్టరుగారు ఒక కానిస్టేబిల్‌ను 2 మరబత్తులను యిప్పించుకరమ్మని పంపించాడు

అందుకు రామనరసయ్యగారు నేనొక్కడనే వున్నాను, అదనపు మనుష్యులెవ్వరూ లేరని చెప్పారు

ఆ తర్వాత ఆయన అట్లనా! నా తడాఖా చూపిస్తాను, అని లైసెన్సు యిప్పించుకొని రమ్మని తిరిగి పోలీసుకు పంపాడు. పనిలో వున్న నరసయ్య తర్వాత తెచ్చి చూపుతానంటే కానీ దుర్భాషలాడి పోలీసు వెళ్ళిపోయాడు

22 తేదీన షాపుకు చెందిన కుర్రవాడు బజారులో సోడాలు అమ్ముతుంటే రమ్మని పిలిచి బండిని పోలీసు స్టేషనులో పెట్టుకొని మీ యజమానిని రమ్మనమని చెప్పారు

రామనరసయ్య వచ్చి బండిని వుంచుకున్నట్లు రసీదు యిమ్మంటే నోటికి వచ్చినట్లల్లా తిట్టాడు. ఆ సమయంలో అక్కడ వున్న ములుగు బిడి ఓ గారు కలుగులాడుటమంచిది కాదని అన్నందుకు సబిన్ స్పెక్టరు వారి ఆఫీసుకువెళ్ళి వారినికూడా తిట్టడం, బెదిరించటం చేస్తున్నాడు

ఇతనిని వెంటనే సస్పెండుచేసి బహిరంగ విచారణ జరపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా జోక్యాలను ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు

తహశీలుదారు ఎన్నికల ప్రచారం

జనగామ, ఏప్రిల్ 22

వరంగల్లుజిల్లా జనగామ తాలూకా తహశీలుదారు పదవ పక్షపాతబుద్ధితో, పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. రిజర్వు అభ్యర్థులకు ధృవపత్రాలను యివ్వటంలో చిక్కులు పెడుతున్నారు. ఓటర్ల జాబితాలను కమ్యూనిస్టుపార్టీకి సకాలంలోయివ్వడం లేదు. కమ్యూనిస్టుపార్టీ అభిమానులనే సెపంతో కొంతమంది గ్రామపట్వారీలను సస్పెండ్ చేస్తున్నారు. ఉదాహరణకు పర్చిపల్లి గ్రామ పట్వారీని ఈ కారణంతోనే సస్పెండుచేశారు

వైకుంఠపురాలతో పాటు కమ్యూనిస్టు కార్యకర్తలతో "కమ్యూనిస్టు పార్టీలో వుంటే ఏ పనులు జరుగవని, అందువల్ల కాంగ్రెసులో చేరుతే ప్రభుత్వం అన్ని సౌకర్యాలు జరుపుతుందు"ని బాహాటంగా ప్రచారం చేస్తున్నారు

ఆంధ్రఎమెచ్యూర్సు పోటీలు

తణుకు, ఏప్రిల్ 26

ఆంధ్రఎమెచ్యూర్సు ఎసోసియేషన్ కార్యవర్గి ఆర్ యస్ శర్మ గారిలా ప్రాస్తున్నారు

ఆంధ్రఎమెచ్యూర్సు వారి ఆధ్వర్యమున తణుకులో మే 22, 23, 24 తేదీలలో జరపబడు బాస్కెట్ బాల్ టోర్నమెంట్సులో పాల్గొనగోరువారు ఈ దిగువ విషయములను గమనించగోర్తాము

ఆటగాండ్ర సంఖ్య ఒక్కొక్క టీముకు పదికుంది. పూర్తిజేసిన ఎంట్రీ ఫారములు పంపుటకు చివరి తేదీ మే 12వ తేదీ. ఎంట్రీఫారములు ఇతర వివరములకు శ్రీ ఆర్ ఎస్ శర్మ, మెయిన్ రోడ్ - తణుకు అని వ్రాయవలె. పోటీలో పాల్గొనువారందరికి వసతి, భోజన సౌకర్యములు ఉచితంగా ఏర్పాటు చేయబడును

బ్యాట్ మింటన్ పోటీలు

ఆలూరు, ఏప్రిల్ 27

ఆలూరులో బ్యాట్ మింటన్ పోటీలు మే 15 నుండి ప్రారంభమగును. అందరు ఈ పోటీలలో పాల్గొనవచ్చును. పోటీలలో పాల్గొనువారికి భోజన వసతులు ఉచితం. వెలపొందినవారికి పెండిరోలింగు కప్పులు, వ్యక్తిగతమైన పెండకప్పులు యివ్వబడును. ఈ పోటీలలో సింగిల్సు, డబుల్సు, మరియు మిక్సింగ్సు పెట్టబడును. రు 50 ఖరీదు 10, 5, 2 లు పోటీలలో పాల్గొనువారు తమ టీములు 5-5-59 తేదీ లోపల క్రింది అడ్రసుకు రసుతో సహా పంపవలెను

ఎ అంజనీరావు, కె ప్రభాకరి, సూర్యం యల్లప్ప బ్యాట్ మింటన్ టోర్నమెంట్సు, ఆలూరు, కర్నూలు జిల్లా.

లేఖలు

భువనగిరి టాకా

మహాశయా,

భువనగిరిటాకా రైతులకు వ్యవసాయ పనిముట్లు సరసమైన ధరలకు అందించే ఉద్దేశ్యంతో నిర్మించబడినది. కాని, యీనాడు ఆ ఉద్దేశ్యం నెరవేరకుండా పోయింది. చాలమంది రైతులు గ్రామాలనుండి భువనగిరికి వచ్చి టన్ రేకులు, బండి పట్టాలు, యినుపలు మున్నగు వస్తువులు యివ్వమని టాకా కార్యదర్శి యస్. చెన్నయ్యగారికి దరఖాస్తు యిస్తే, దాని పైన స్థానిక పంచాయితీబోర్డు లేక వ్యవసాయ సహకారసంఘం ధృవీకరణ కావాలని అంటాడు. అది చేయించిన తర్వాత యివ్వడుకూడా. మూడు రోజులకు రమ్మంటాడు. తిరిగి మళ్ళీ మూడవరోజు వెళ్ళి అడిగితే, నీకరఖాస్తు కమిటీ నుండి ఇంకారాలేదు. తిరిగి వారం రోజులకు రమ్మంటాడు. ఈ విధముగా నెలల తరబడి తిరగలేక, ఖర్చులు భరించలేక రైతులు మార్కెటులోనే కొనుక్కొంటున్నారు. అలాంటిపుడు యీ టాకా వుండీ ఎవరికి ఉపయోగ పడుచున్నట్లు? టాకాకు వచ్చే వేలరూపాయల టన్ రేకులు, బండిపట్టాలు యెక్కడకు పోవుచున్నవి? కాన ప్రభుత్వం యీ విషయంలో టాకా కార్యదర్శిపై చర్య తీసుకోగోరుచున్నాను.

పి చిన్నారెడ్డి,
తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యుడు,
భువనగిరి.

శారదా పాఠశాలలను స్వాధీనం చేసుకోవాలి

హిందూపురం ప్రాథమిక ఉపాధ్యాయుల తీర్మానం

హిందూపురం, ఏప్రిల్ 24

ఇటీవల హిందూపురం పట్టణ ప్రాథమికోపాధ్యాయుల సమావేశం శ్రీ బి నల్లప్పగారి అధ్యక్షతను జరిగింది. అనంతపురంజిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ ఆర్ హనుమంతప్పగారుహాజరయ్యారు.

జిల్లా పాఠశాలల స్వాధీనానికిగాను స్పెషల్ డి ఇ ఓ గారు వచ్చిన వెంటనే పాఠశాలలు ఇస్తానని శ్రీ కిల్లూరు సుబ్బారావుగారు వ్రాసి యిచ్చారు. దీనిపై వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతాహారందరు తమ పాఠశాలలను ప్రభుత్వ స్వాధీనం చేయవలసిందిగా, విద్యాధికారి ఎయిడెడ్ పాఠశాలల మేనేజర్లందరికి విజ్ఞప్తులు పంపించారు. కాని జిల్లాలోని పాఠశాలలన్నీ స్వాధీనమైనా, శ్రీవారి పాఠశాలలు స్వాధీనం కాలేదు. విద్యాధికార్లు వచ్చినపుడు శారదా పాఠశాల కరస్పాండెంటుగారైన శ్రీ కిల్లూరు నాగేశ్వరరావుగారు దొరకడమేలేదు. జిల్లాలో ఏ ఎయిడెడ్ పాఠశాలల్లోను జరుగని అక్రమములు ఈ పాఠశాలల్లో జరుగుచున్నవి. ప్రభుత్వ చట్టాన్ని కాంగ్రెసు శాసనసభ్యులు, మీదుమిక్కిలి మాజీడిప్యూటీస్పీకరుగారు అమలుజరపకపోవటం విచారకరమని" తీర్మానించారు

శ్రీ కిల్లూరు సుబ్బారావుగారు, అసెంబ్లీ సమావేశాల్లోను, బహిరంగ సభల్లోను ప్రాణనిమిత్తమైనా లేక ఉపన్యాస పటుత్వముకోసంగాని, పట్టెటూళ్ళలో "ప్రాథమికోపాధ్యాయులే పెట్టబడిదారు" గాన వారి వేతనములు పెంచనవసరములేదని మాట్లాడుతున్నందుకు గర్హిస్తూ తీర్మానించారు

తరువాత హిందూపురం పెంటరు సంఘానికి అధ్యక్షులుగా శ్రీ బి నల్లప్పగారు కార్యదర్శిగా శ్రీ డి ఎం. కృష్ణమూర్తిగారు, మరి 15 మంది కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు

సభలు సమావేశాలు

ఏలూరుతాలూకా 6 వ వ్యవసాయ కార్మిక మహాసభ మే నెల 7, 8 తారీఖులలో ఏలూరు తాలూకా సీతంపేట గ్రామంలో జరుగుతుంది

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లా యూనిట్టువారి ఆధ్వర్యమున, మే నెల 2 వ తేదీన ద్వితీయ కృష్ణాజిల్లా హోమియోవైద్యమహాసభ విజయవాడ అసాయి రోగవైద్యశాల, అన్నమ్మ తోట దగ్గర జరుగుతుంది

* * *

నందిగామ తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గి సమావేశం యీనెల 30 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు నందిగామలో జరుగుతుంది

♦ ♦ ♦

గూడూరు డివిజన్ కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గి సమావేశం గూడూరు పట్టణంలో మే నెల 1, 2 తేదీలలో జరుగుతుంది

* * *

కావలి తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ మే 7, 8 తేదీలలో బట్టేలంకలో జరుగుతుంది

సూజీవీడు మార్కెటింగు సొసైటీ ఎన్నికలు

అధికారగ్రూపు అక్రమాలు

సూజీవీడు, ఏప్రిల్ 25

సూజీవీడుతాలూకా మార్కెటింగు సొసైటీ మహాజనసభ నిన్న యిక్కడ జరిగింది. 140 మంది సభ్యులు హాజరు అయినారు. సంఘంతరఫున గోడౌను నిర్మించుటకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు

తర్వాత 11 మంది డైరెక్టరులను ఎన్నుకోవలసివుంది. అధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావుగారు చేతులు ఎత్తించి, ఓట్లు లెక్కించే విధానాన్ని అనుసరిస్తానని అన్నారు

దీనికి ప్రత్యామ్నాయంగా శ్రీ దాసరి నాగభూషణరావుగారు మొత్తంపేర్లు వ్రాసి మార్కుచేసే పద్ధతి ప్రజాస్వామికంగా వుంటుందని సూచించారు. కాని అధ్యక్షులు చేతులెత్తే పద్ధతిని జరుపుటకు నిశ్చయించారు

డెమాక్రటిక్ పార్టీ వారి పేర్లు 7, కమ్యూనిస్టుపార్టీ వారి పేర్లు 4, మొత్తం 11 పేర్లను శ్రీ నాగభూషణరావు (తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) గారు ప్రతిపాదించారు

మాదల వెంకటేశ్వరరావు స్థానిక రాజాగ్రూపుతో కలిసి ఏర్పరచిన 11 మంది పేర్లపట్టిని శ్రీ మలిపెద్ది దశరథరామయ్యగారు ప్రతిపాదించారు

ఇందులో డెమాక్రటిక్ పార్టీ వారు విరుగుకు, కమ్యూనిస్టులు ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

దీనిలో మాదల వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు అభ్యర్థుల ఓట్లను తర్వాత తక్కువగా రికార్డువ్రాసి ఓడించాడు

ఆ విధంగా కూడా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ధర్మలింగారావుకు, అధ్యక్షుని గ్రూపు అభ్యర్థి శ్రీ రంగారావుకు చెరి 66 ఓట్లు వచ్చాయని ప్రకటించి, చట్ట ప్రకారం లాటరీ తీయకుండా తన కాస్టింగు ఓటు వేశానని, రంగారావు గెలిచాడని ప్రకటించాడు

ఈ విధంగా అక్రమపద్ధతుల్లో జరిపి తుదకు ఎజండా పూర్తిగాకనే దొడ్డి గుమ్మం ద్వారా పుస్తకాలు తీసికొని వెళ్ళిపోయాడు

ఎన్నికకు ముందు శ్రీ నాగభూషణరావుగారు రాజీకి చేసిన ప్రయత్నాలను వారు వినక తిరస్కరించారు.

మంత్రి సహకారశాఖా మంత్రుల సమావేశం జూలైమాసంలో మైసూరులో జరుగుతుంది

ప్రకటన

గుంటూరు గ్రామం, చౌత్రావీధి కాపురస్తుడు, లేటు నూనె శివయ్యగారి కుమార్తె పొండురంగారావు యిందు మూలకంగా తెలియజేయునది - నాకు శంకరముతోను, మనస్సులోను అస్వస్థతగా యున్న సమయంలో, నా మామగారైన జమిలి గోవిందరాజులు, నా బావమరది జమిలి చంద్రమౌళి, గుంటూరు పట్టాభిపురం కాపురస్తుడు అంబడిపూడి రామబ్రహ్మం, దుస్సలాహల సహాయంతో నా భార్య అయిన అసూయమ్మ నా సర్వహక్కు భుక్తులను గుర్తించుటంటి యాబదాస్తిని తన పేరిటకి 26-12-1958 వ తేదీన మోసపూరితంగా సెటిల్‌మెంట్ డీడ్ వ్రాయించుకొని, రిజిస్టరు చేయించుకొనియున్నది. సదరు దస్తావేజు, మోసవిధముగాను, నా యిష్టములేకుండాను వ్రాయించుకొనబడినది. కనుక ఈ ప్రకారము చెల్లకోరదు. సదరు దస్తావేజునుండి నా భార్యకు ఎట్టి హక్కులను సంక్రమింపజాలవు. 26-2-59 వ తేదీన పై దస్తావేజును రద్దుపర్చి Revocation deed ను రిజిస్టరు చేయించి సదరు విషయమును నేను ఆమెకు రిజిస్టరు నోటీసు ద్వారానూ, టెలిగ్రాం, ద్వారానూ తెలియచేసివున్నాను. గనుక నాఆస్తిపై అసూయమ్మకుయిలేదులకు ఎట్టి అన్యాక్రాంతములు చేసినను, అవి అక్రమప్రకారం చెల్లకోరవని, యిందుమూలకంగా యావత్మందికి తెలియజేయడమైనది

నూనె పాండురంగారావు,
27-4-59

సలుగురిలోకి వెళ్లినప్పుడు



సలుగురిలోకి వెళ్లినప్పుడు

ఎలెక్ట్రిక్ పోల్ ఎల్ఫ్ రెస్ట్ ప్రింట్ బట్టతో కప్పిన, రంగు తొలుగుకొని అత్యధికీయముగా కనుపడుతుంది. ఈ బట్టల అత్యాధునికమైన రంగులు మరియు డిజైనులు పెలిసిపోవు. ఎన్నోసార్లు ఉతికినా కూడా మన రంగులు క్రొత్తవాటివలె మన తలుచుకుంటా ప్రకాశవంతముగా కనుపడునని అమెకు తెలియును

జెహాంగీర్ వకీల్ మిల్స్
అహ్మదాబాద్
JVM 99 TL
EVEREST

సొసైటీ భవనాల తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశం

గుంటూరుజిల్లా మార్కెటింగు సొసైటీని స్వాధీనం చేసుకోటానికి శ్రీ మంతెన వెంకట్రాజుగారి అఘాయిత్యం

గుంటూరు, ఏప్రిల్ 27

నేటి మధ్యాహ్నం 11 గంటలకు గుంటూరుజిల్లా మార్కెటింగు సొసైటీ భవనాల తాళాలను పగులగొట్టి, ప్రభుత్వం నామినేట్ చేసిన డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు శ్రీ మంతెన వెంకట్రాజు తదితరులు భవనంలోకి ప్రవేశించారు. ఈ విషయమై సొసైటీ బిజినెస్ మానేజరు పోలీసులకు రిపోర్టు యిచ్చారు.

ఈ ఉదంతానికి సంబంధించిన వివరాలిని

గుంటూరుజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీకి డెమొక్రాటిక్ పార్టీకి చెందిన శ్రీ బాగర్లమూడి చంద్రమౌళి గారు చాలాకాలంగా అధ్యక్షులుగా ఉన్నారు

ఇలా ఉండగా, ఆంధ్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాలను, లోగడ కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌గారిచ్చిన వాగ్దానాలను కాదన్ని ఏప్రిల్ 16 వ తేదీన కొత్త డైరెక్టర్లబోర్డును నియమించింది మంత్రివర్గ సూచనకు చెందిన శ్రీ మంతెన వెంకట్రాజుగారు ఈ కొత్త బోర్డుకు అధ్యక్షులు

తమ నిరంకుశ చర్యకు తలఒగ్గరాదని, నామినేటెడ్ బోర్డుకు సొసైటీని అప్పగించరాదని భావించి, ఏప్రిల్ 23 వ సొసైటీ జనరల్ బాడీ సమావేశమైంది. నూతన సంవత్సరం డైరెక్టర్లను ఎన్నుకున్నారు. మీద 24 వ తేదీన సమావేశమై తిరిగి శ్రీ బాగర్లమూడి చంద్రమౌళిగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు

ఏప్రిల్ 23 వ ఎన్నిక జరుగకుండా చేయాలని మంతెన వెంకట్రాజుగారు కోర్టుఇంజంక్షను యిప్పించారు కాని కోర్టు ఉత్తర్వు వచ్చేలోగానే ఎన్నికలు అయిపోయాయి

పిర్యాటు శ్రీ చంద్రమౌళిగారు ఉద్యోగఖాళీలకు కోర్కెపై ఏప్రిల్ 27, 28 తేదీలకు ఆఫీసుకు సెలవు దినాలుగా ప్రకటించారు

ఆఫీసుకు సెలవుదినమైన నేటి ఉదయం 11 గంటలకు శ్రీ మంతెన వెంకట్రాజుగారు, తదితరులు ఆఫీసుతాళాలు పగులగొట్టి భవనంలోకి ప్రవేశించారు. ఈ విషయం పోలీసులకు తెలియజేయబడ్డది

(ప్రత్యేకలేఖరి)

పర్చూరు గ్రామంలో పెద్ద అగ్ని ప్రమాదం

సుమారు 2 లక్షల విలువగల ఆస్తి నష్టం

పర్చూరు, ఏప్రిల్ 27

ఈ నేల పొద్దుమాక్రం షుమారు మూడు గంటల సమయంలో గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా పర్చూరు గ్రామంలో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. మూడు పొగాకు కంపెనీలకు చెందిన సరకులు, సామాను గోడౌనులలోవున్న సుమారు500 పుట్ల పొగాకు, భవనాలతో సహా అగ్నికి ఆహుతి అయినాయి

వీటితోపాటు సామాను పూరిండ్లు కూడా కాలిపోయినాయి

మొత్తంమీద ఈ గ్రామంలో కొండున్నర లక్షల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనదని అంచనా వేస్తున్నారు.

ఇంతపెద్ద నష్టం ఈగ్రామానికి ఇంతకు పూర్వమెన్నడూ జరుగలేదు.

గుంటూరు, చీరాలనుండి అగ్నిమాపక దళాలువచ్చి మంటలనార్పుతున్నాయి స్థానిక యువకులు, సబ్ ఇన్‌స్పెక్టరు నాయకత్వాన పోలీసులు కూడా మంటల నార్పడంలో బాగా సహాయపడుతున్నారు.

వార్సా రాజ్యాల సమావేశం ప్రారంభం

వార్సా, ఏప్రిల్ 27

వార్సా ఒడంబడికకు సంబంధించిన ఎనిమిది దేశాలకు, చైనాకు సంబంధించిన ప్రతినిధులతో నేడిక్కడ సమావేశం ప్రారంభమైంది మే 11 వ తేదీన జెనీవాలోజరిగే నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ఇచ్చిన సోవియట్ చేసిన ప్రతిపాదనలను గురించి వీరి సమావేశంలో చర్చిస్తారు.

విదేశ వార్తలను అందజేయడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

భారతీయ పత్రికలకు విదేశ వార్తలను సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లకోసం వచ్చే కొద్ది నెలల్లోనే భారత ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించనున్నదని నేడు లోక్‌సభలో సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టర్ కేస్కర్ తెలియజేశారు

అన్ని కేంద్రాలనుండీ సంతృప్తికరంగా విదేశ వార్తలను తెప్పించాలనే భావంతో మొత్తం పరిస్థితినంతటినీ ప్రభుత్వం పునఃపరిశీలించుతున్నదని కూడా ఆయన చెప్పారు.

ఇద్దరు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ కేస్కర్ ఈ విషయాలను తెలిపారు

టిబెట్ సమస్యపై మే 4 న రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

మే 4 వ తేదీన టిబెట్ సంఘటనల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి రాజ్యసభ చర్చ జరుగుతుంది

స్వతంత్ర సభ్యుడు డాక్టర్ హెచ్ యన్ కుంజ్రూ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై ఈచర్చ జరుగుతుంది

పార్లమెంటు ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధివర్గం ఏప్రిల్ 29 వ తేదీనుండి అనువాళాలపాటు అమెరికా పర్యటిస్తుంది

మసూరీలో టిబెట్ మహాపీఠాధిపతి మంతనాలు

మసూరీ, ఏప్రిల్ 27

టిబెట్ మాజీ ప్రధాని అఖూంగ్యా తమ టిబెట్ పరిస్థితిపై దలైలామా సన్నిహితులతో సంభాషణలు జరిపారు

దలైలామా ముఖ్య సలహాదారులతో అఖూంగ్యా ఇలా సంభాషణలు జరపడం ఇది మూడోసారి

అఖూంగ్యా, ఆయన అనుచరులూ 1954 నుండీ కాలింపాంగ్‌లోవుంటూ వచ్చారు ఇప్పుడు తమ కార్యాలయాన్ని శాశ్వతికంగా మసూరీకి మార్చారు

మరో సెలవురోజు పనిచేస్తేనే 'మేడే' నాడు సెలవు

ప్రభుత్వ షరతులు

హైదరాబాద్, ఏప్రిల్ 27

మరో మూడూ సెలవురోజు కార్మికులు పనిచేసేపక్షంలోనే వారికి 'మే దినోత్సవం' నాడు సెలవు మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వమూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ వివిధ పరిశ్రమల్లోని ప్రభుత్వ అధికారులందరికీ ఉత్తర్వులిస్తున్నాయి. ఇదే పద్ధతిని ప్రయివేటు ప్రభుత్వ పరిశ్రమల్లో అనుసరించవలసిందిగా కోరడం జరిగింది

ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ఇదేరకమైన ఉత్తర్వును ఆయా ప్రభుత్వ పరిశ్రమల్లోని తమ అధికారులందరికీ జారీ చేయనున్నారు. (ని వి)

కనీస వేతన నిర్ణయ సంఘం

స్థానికసంస్థల పనివారల స్థితిగతుల పరిశీలనకై ఆంధ్ర ప్రభుత్వం చే నియామకం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్‌లోని మునిసిపాలిటీలు, పంచాయితీలు, కార్పొరేషన్లు వగైరా స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల వేతన, తదితర పని పరిస్థితుల్నిగూర్చి పరిశీలించేందుకూ, ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలోవున్న వేతనాలను తిరుగతోడి అలా తిరుగతోడిన స్కేళ్ళను తెలంగాణా ప్రాంతానికికూడా విస్తరింపచేసే విషయమై ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "కనీస వేతన సంఘాన్ని" నియమించింది.

ఈ సంఘం ఆరు మాసాలలో నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఇది కేంద్ర వేతన చట్టం క్రింద నియమితమైన కమిటీ తీరుమీద్రాష్ట్రంలోని 15,999 మంది మునిసిపల్, తదితర స్థానిక శాఖల్లో పనివారల జీతభత్యాల్ని గూర్చి పరిశీలన జరుపుతుంది

ఈ కమిటీలో ఈ క్రిందివారు సభ్యులుగా వుంటారు స్థానిక పరిపాలన ఇన్స్పెక్టర్ జనరల్ (అధ్యక్షుడు), ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ యిన్స్పెక్టరు, డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (ప్రజారోగ్యం, స్థానిక సంస్థలు), శ్రీ అమరసాద్ బర్మన్ (ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు), శ్రీ కె ఆర్ అబ్బాయి (హెచ్ ఎమ్ ఎస్), శ్రీ నరసింగరావు, ఎ ఎల్ ఏ (ఎస్ టి యు సి), హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, శ్రీ ఎ సి సుబ్బారెడ్డి (సెల్లారు మునిసిపాలిటీ అధ్యక్షుడు), శ్రీ ఎ సుబ్బారావు (గోదావరిజిల్లా పంచాయితీ సంఘాధ్యక్షుడు)

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఇదే మొట్టమొదటి "కనీస వేతన సంఘం" మాజీ హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన కనీసవేతన సంఘం 1952 లో నివేదికను సమర్పించింది కాని దాని నంతవరకు ప్రకటించలేదు.

బొంబాయిలో మావో చిత్రానికి అపచారం

చైనా దినపత్రిక తీవ్ర అసమ్మతి

హాంకాంగ్, ఏప్రిల్ 27

చైనా అధ్యక్షుడు మావో చిత్రానికి బొంబాయిలో జరిగిన అపచారాన్ని నేడు ఒక చైనా దినపత్రిక పేర్కొని చైనా భారతదేశాల స్నేహధర్మాన్ని కాపాడటంకోసం ఇలాంటి దుర్వ్యవహారం జరగకుండా భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తెలియజేసింది

"క్వాంగ్ మింగ్ డైలీ"లో ప్రచురించిన ఈ వ్యాసంలో వివరాలను నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

"చైనాపై భారతదేశంలోని పత్రికలు, కొంతమంది దురాక్రమణవాంఛాపరులు లేవదీస్తున్న గాలిదుమారాన్ని చూస్తుంటే వారికి ఎట్టి అడ్డూ అదుపూ లేని అతి "స్వేచ్ఛ" ఉన్నట్టు బోధపడుతుంది ఇది అతి "స్వేచ్ఛ" అని చెప్పడానికి భారతదేశంలో ఇటీవల జరిగిన అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయని "క్వాంగ్ మింగ్ డైలీ" వ్రాస్తూ ఇలా తెలియజేసింది

"బొంబాయిలో దాదాపురందమంది అల్లరిమూకలు చైనా దౌత్యకార్యాలయం ఎదుట చేరి ఒక "ప్రదర్శనం" జరిపారు. చైనా ఒక సామ్రాజ్యవాద దేశమంటూ వారు చేసిన పెట్రేటు చైనా అధ్యక్షుడైన మావో సే టుంగ్ చిత్రాన్ని టామాటో పళ్లుపెట్టికొట్టి నానా కరాబూ చేశారు భారత పోలీసులు అక్కడ ప్రేక్షకుల్లా నిలబడ్డారేగాని ఏమీ వారించలేదు

భారత చైనా దేశాలమధ్య స్నేహభావాన్ని కాపాడడంకోసం ఇటువంటి అల్లరిమూకలు హద్దులు దాటకుండా, వారికి చేయ్ స్వేచ్ఛ అతి స్వేచ్ఛగాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి

చైనా జాతీయ ప్రజాసభలో విమర్శ

చైనా జాతీయ ప్రజాసభలో నేడు కూడా భారతదేశంలోని కొందరు దురాక్రమణ వాంఛాపరులు టిబెట్టు విషయంలో సాగిస్తున్న ప్రచారాన్ని, చైనా ఆంతరంగిక విషయాలలో చేసుకుంటున్న జోక్యాన్ని ఖండించారు.

అంతర్జాతీయ న్యాయసూత్రాలలో అనుభవజ్ఞుడైన ఒక ప్రతినిధి మాట్లాడుతూ టిబెట్టులోని కొంతమంది తిరుగుబాటు దారులకు కొంతమంది భారత రాజకీయవేత్తలు యిస్తున్న తోడ్పాటు, చైనా ఆంతరంగిక విషయాలలో జోక్యం కల్గించుకోవడమే నన్నారు "దలైలామా జారీ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటన ఆయన పెత్తన క్రింద బడింది ఇటువంటి సమయంలో భారతి చైనాదేశాల మైత్రిని ప్రధానంగా ఎంచే చైనా ప్రజలమానంగా వూరుకోలేరు"

కొమింగ్‌టాంగ్ రివల్యూషనరీ కమిటీ స్థాయిసంఘ సభ్యులు పెన్-లి-జా భారతదేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలా అన్నారు

"మీరు పొరపాటు అంచనాలు చేశారు చైనా ప్రజలు శాంతిశాసులు, స్నేహపాత్రులు కాని 60 కోట్ల చైనా ప్రజలు మాత్రం బలహీనులు కాదు. మేము నిర్మించుకుంటున్న సుందర ఉద్యానవనాన్ని పాడుచేయడానికి భారతదేశంలోని కొందరు ప్రయత్నిస్తే చైనా ప్రజలు చూస్తూ వూరుకోరు

"ప్రపంచ శాంతికోసం, శాంతియత సహజీవనం కోసం, భారతదేశంలో ఏర్పాటుచేసే స్నేహం చైనాతో కలిసి పంచశీల సిద్ధాంతాలను రూపొందించారో వారుగతాన్ని ఒకసారి స్మరించి చాలా విజ్ఞతతో వ్యవహరించాలని కోరుతున్నాము. సామ్రాజ్యవాదులు తేసిన వన్నాగాల్లో పడిపోకుండా చూసుకోవాలని కోరుతున్నాము

చైనా భారత దేశాలను విడదీస్తే దాని వలన సామ్రాజ్యవాదుల దురాక్రమణకు మంచి అవకాశం ఏర్పడుతుంది. భారతదేశానికి హానికలుగుతుంది" అన్నారు

మరొక ప్రతినిధి మాట్లాడుతూ "టిబెట్టుకు స్వాతంత్ర్యం" అనేనినాదం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పన్నాగమని అన్నారు వలస పరిపాలనకు ఇది మారుపేరన్నారు భారతదేశంలోని దురాక్రమణవాంఛాపరులు కొందరు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాత పాటనే పల్లిస్తున్నారని నిరసించారు.

హైద్రాబాద్‌లో దంతవైద్య మహాసభ

హైదరాబాద్, ఏప్రిల్ 28

అఖిలభారత దంతవైద్య మహాసభ హైదరాబాద్‌లో జరుగనున్న ఈ మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు నిజాం డాక్టర్ ఎమ్ ఎస్. రావుగారిని, కార్యదర్శిగా డాక్టర్ బి ఆర్ మెహ్రోత్రాగారిని ఆంధ్రప్రదేశ్ దంతవైద్య సంఘ బ్రాంచి సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు (ని వి)

భారతదేశానికి ఇరాక్ రైల్వేప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

భారతరైల్వేలను పరిశీలించడానికి, భారత రైల్వేఅధికారులతో సాంకేతిక విషయాలు చర్చించడానికి, నలుగురు సభ్యులతోకూడిన ఇరాక్ రైల్వే ప్రతినిధివర్గం నేడు ఢిల్లీ వచ్చింది

వారు ఒక వారంరోజులు భారతదేశంలో వుంటారు.

గోపాలన్ హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

వర్గం ఒకటి కిసాన్ సభ కూడా వ్యవసాయ కార్మికుల కర్తవ్యాలపై శ్రద్ధ వహించి, వారికి ప్రత్యేక యూనియన్ పద్ధతులపైన ప్రత్యేక సంస్థలను నిర్మించాలన్నారు. వారికి కిసాన్ సభ కూడా నిర్ణయించేందుకు కిసాన్ సభ కూడ ఆందోళన చేయాలన్నారు.

ఈ మధ్యకాలంలో, పంజాబులో జరిగిన అభివృద్ధిపన్ను వ్యతిరేకోద్యమం ఒక బ్రహ్మాండమైన పోరాటం ప్రాజెక్టులకు అయినఖర్చును కొలబద్దగా తీసుకొని, నీటితీరువా విధించడం తప్పని ఆయన చెప్పారు ఆ సమస్యకు సంబంధించిన అన్ని వర్గాలవారితో ఒక నీటి తీరువా బోర్డును ఏర్పరచాలని ఆయన సూచించారు.

ముందున్న కర్తవ్యాలు

రాబోయే సంవత్సరంలో, ముందుకు వస్తూన్న పోరాటాలకు కిసాన్ సభ కార్యకులు సిద్ధంగా వుండాలని ఆయన ఉద్బోధించారు రైతులపైకి త్తన్నను విధించే అవకాశమందనీ, అభివృద్ధి భారమంతా సామాన్య ప్రజలపైనే పెట్టే ప్రభుత్వ ప్రయత్నం సాగకుండా ఉండేందుకు దృఢ నిశ్చయంతో నిరంతర పోరాటం సాగించాలన్నారు.

వరోజాన తరగతులను ఏర్పాటు చేయవలసిందనీ, అభివృద్ధి పొందిన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయాలనీ, సహకార - అప్పు - సంఘాలను స్థాపించాలని ఆయన కిసాన్ సభ కార్యకర్తలనుఉద్బోధించారు అనుకూల ప్రాంతాల్లో సమూహ సహకార్యవ్యవసాయ క్షేత్రాలను స్థాపించాలని చెప్పారు.

పరిపాలనలో పంచాయితీలు చాల ప్రముఖపాత్రను నిర్వహించ బోతున్నాయి కాబట్టి పంచాయితీల్లో కార్యక్రమంపై కిసాన్ సభ కార్యకర్తలు అత్యంతశ్రద్ధను చూపాలన్నారు పంచాయితీలను ప్రజాస్వామ్యం చేయాలనీ, వాటికి విస్తృతాధికారాలివ్వాలనీ, కిసాన్ సభ వచ్చే సంవత్సరం పెద్ద ఉద్యమాన్ని ప్రారంభిస్తుందనీ చెప్పారు

లోక్‌సభలో నెహ్రూ

(1వ పేజీ తరువాయి)

మైనదనీ, అయితే ఆ నిరసనభావం ప్రభుత్వం తెచ్చుకొట్టింది కాదని శ్రీ నెహ్రూ అన్నారు అసలు ఆ నిరసనకు రాజకీయ స్వభావంకూడా లేదన్నారు కేరళం అది మానవత్వం పట్ల పానభూతిగా మాత్రమే వ్యక్తమైనదన్నారు స్వకీయిద్ధంగా ప్రజల్లో ఏర్పడిన అభిప్రాయమది. బహుశా ఆసియాలోని ఇతర బౌద్ధదేశాల్లోకూడా ఇదేరకమైన అభిప్రాయం వుండివుంటుందని తాననుకొంటున్నానని శ్రీ నెహ్రూ అన్నారు

"టిబెట్ సమస్యపై చైనాతో భారతదేశం ఒడంబడిక చేసుకున్న పుటినుండీ మేము టిబెట్‌పట్ల వ్యవహరించిన పద్ధతివిబట్టే భారతదేశానికి టిబెట్‌లో ఎలాంటి రాజకీయ, ఇతర దురాక్రమణ వాంఛా లేవట్లు స్పష్టపడుతున్నది"

ఈ సమస్యపై భారత ప్రభుత్వం అనుసరించు విధానం మూడు సూత్రాలపై ఆధారపడివున్నదని శ్రీ నెహ్రూ అన్నారు అవి యివి (1) భారతదేశ ఐక్యత, రక్షణ, (2) చైనాతో స్నేహ సంబంధాలను కొనసాగించుకోవాలనే వాంఛ, (3) టిబెట్ ప్రజలపట్ల మానుకల గాఢమైన సానుభూతి

ఈ విధానాన్నే భారతదేశం యిక ముందు కూడా కొనసాగించుతుంది ఎందుకనగా అంటే ఇదే సరియైన విధానమని మేము భావించుతున్నాం ప్రస్తుతానికే కాదు భవిష్యత్తుకూడా ఇదే మంచిదని అనుకొంటున్నాం.

"మా కు సంబంధించినంతవరకూ ఇదే విధానాన్ని ఇక ముందుకూడా అనుసరించుతాం చైనాకూడా అలాగే వ్యవహరించగలదని ఆశించుతున్నాం

భారతదేశంలో కొంతమందికి దురాక్రమణవాంఛ, జోక్యం కల్పించుకోవాలనే కోర్కెగలదని చైనాలోని కొందరు చేసిన ఆరోపణలు తమకు బాధ కలిగించాయని ప్రధాని నెహ్రూ అన్నారు ఈ విషయమై తమ తీవ్రమైన విచారాన్ని పెకింగ్‌లోని చైనా ప్రభుత్వానికి భారతప్రభుత్వం తెలియజేసిందనికూడా శ్రీ నెహ్రూ తీసుకున్నారు తెలియజేశారు చైనావారు చేసిన ఆరోపణలలో ఎలాంటి సత్యం లేదని ఆయనన్నారు

దలైలామా లేఖ పూర్ లోనూ, ఆతరువాత ముస్సూరీలోనూ చేసిన ప్రకటనలలో భారతీయ అధికారులకు ఎలాంటి సంబంధం లేదన్నారు ఆప్రకటనలను రూపొందించడంలో భారతీయ ఉద్యోగులకు ఎలాంటి పాత్ర నిర్వహించలేదన్నారు లేఖ పూర్ ప్రకటనను ఇంగ్లీషులోకి అనువదించి పత్రికా విలేఖరులకు అందజేయడంలో మాత్రమే భారతీయ ఉద్యోగులకు సంబంధం కలదన్నారు

స్వదేశ, విదేశ పత్రికా విలేఖరుల నుండికూడా దలైలామాకు రక్షణ కల్పించడానికికూడా ప్రభుత్వం చర్యలను తీసుకొన్నదన్నారు ప్రపంచ ప్రాముఖ్యతగల వార్తలను ఇద్దాకనే అందర్దాలనీ, పత్రికా విలేఖరులు దలైలామాపైనా, ఆయన బృందంలోని ముఖ్యులపైనా అనవసర వొత్తిడి తెచ్చే ప్రయత్నం చేయలేదన్నారు.

అతడు వారి శ్రీ నెహ్రూ తన ప్రకటనలో దలైలామా భారత పరిధిదాటుకుంటి ముస్సూరీవరకూ రావడానికి చేసిన ఏర్పాట్లను గురించి వివరించారు

ఇలాంటి ప్రకటనలే రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు చేశారు.

ఆస్ట్రేయాసియా దేశాలకు చెందిన 50 మంది ప్రతినిధులు వ్యవసాయ మార్కెటింగు పథకాల విషయమై చర్చించేందుకు ఢిల్లీలో సమావేశమైనారు.

పి. టి. ఐ, టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికల ప్రచారం

నవచైనా వార్తాసంస్థ నిరసన

లండన్, ఏప్రిల్ 27

చైనాపై, చైనా వాసులపైన భారతదేశంలోని కొన్ని పత్రికలు, వార్తా సంస్థలు పనిగట్టుకొని దుష్ప్రచారంసాగిస్తున్నాయని నవచైనావార్తా సంస్థ నేడు విమర్శించింది.

"చైనావుండి టిబెట్టు భాగాన్ని విడగొట్టే ఉద్దేశ్యంతో భారతదేశంలోని కొందరు దురాక్రమణ వాంఛాపరులు జరిపిన కుట్రలను మరొకసారి అంటగట్టుటకు "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక చాలా దురుద్దేశ్య పూర్వకంగా వాస్తవ విషయాలను తారుమారుచేసింది

ఈ సమాచారం నాడు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక న్యూఢిల్లీ విలేఖరి ముస్సూరి ప్రకటనపై వ్యాఖ్యానం చేస్తూ, ఆయన టిబెట్టు సమస్యను అచాణ సాధ్యమైన రాజకీయ సమస్యగా పేర్కొనడమేకాక చైనా ఏమి చేయాలనుకున్నదీ తేలాలనీ వ్రాసింది ఇది చాలా "వాక్రుచ్చు పన్నుగడ" అని నవచైనా వార్తా సంస్థ పేర్కొంది.

పి టి ఐ వార్తా సంస్థ ప్రచారం గురించి నవచైనా వార్తాసంస్థ ఈ విధంగా వ్రాసింది

"గత లక్ష్మీవారం టిబెట్టు సమస్యపై పి టి ఐ. రాజకీయ విలేఖరి ఒక వ్యాఖ్యవ్రాస్తూ, చైనా - భారత దేశాల స్నేహాన్ని భగ్నం చేయడానికి భారతదేశ దురాక్రమణ వాంఛాపరులు చేస్తున్న యత్నాలన్నింటిని కప్పిపుచ్చడంలో చాలా తంటాలు పడ్డారు.

"చైనా జాతీయ ప్రజాసభలో పంచన్ లామా చేసిన ప్రసంగం ఆయన స్వంతంకాదని ఈ వ్యాఖ్యాత నిందా ప్రచారాన్ని చేశారు

"పంచన్ లామా ప్రసంగంపై" అభిజ్ఞుల, పరిశీలకుల" అభిప్రాయాలంటూ పి టి ఐ విలేఖరి పంపిన వార్తలు కేవలం కట్టుకథలనీ, ఇది పంచన్ లామాపై దుష్ప్రచారం సాగించే విధంగానే కల్పించబడినవనీ "టా-కుంగ్-పావో" పత్రికలో సెంగ్-మింగ్ అనే రచయిత వ్రాసిన వ్యాసాన్ని కూడా నవచైనా వార్తా సంస్థ ప్రసారం చేసింది

కేరళ భూసంస్కరణల బిల్లు రాజ్యాంగానికి అనుగుణమైనదే: శాసనసభలో అడ్వొకేట్ జనరల్ వెల్లడి

తిరువనంతపురం, ఏప్రిల్ 27

1957 డిసెంబర్ 18 నుండి కొన్ని సందర్భాలలో జరిగిన వ్యక్తిగత భూమి మార్పిళ్ళు చెల్లనేరవని రాష్ట్ర వ్యవసాయ సంస్కరణ బిల్లులో రూపొందించిన అంశానికి భారత రాజ్యాంగంలో ఎట్టి ఆటంకమూ లేదని కేరళ అడ్వొకేట్ జనరల్ నేడు రాష్ట్ర శాసనసభలో అభిప్రాయం వెలిబుచ్చారు.

కేరళ వ్యవసాయ సంస్కరణబిల్లులోని కొన్ని అంశాలు రాజ్యాంగానికి విరుద్ధంగా వున్నట్లున్నాయని శాసనసభలో కొంతమంది ప్రతిపక్షసభ్యులు సందేహం వెలిబుచ్చి ఇందుకు నిపుణులు సలహా అడుగవలసిందిగా కోరినపిమ్మట శాసనసభ స్పీకర్ కేరళ అడ్వొకేట్ జనరల్‌ను దానిపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చమని అర్థించారు దానిపై అడ్వొకేటు జనరల్ పైవిధంగా చెప్పారు

అంతకుముందు బిల్లుపై గత అయిదు రోజులుగా పాలుతున్న చర్చకు రెవెన్యూమంత్రి శ్రీమతి గౌరి సమాధానమిచ్చారు

తిరువాన్కూర్ ప్రాంతంలోని చిన్నకారు భూహామందులక్రిందన్న కౌలుదారులు చిన్నకారు రైతులనుండి భూమిని కొనుబడి చేయడానికి అవకాశం కల్పిస్తూ మరో అంశం బిల్లులో వుంది దీనిపైకూడా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు సందేహం వెలిబుచ్చారు

అడ్వొకేట్ జనరల్ తనఅభిప్రాయం చెబుతూ, న్యాయ చట్టాలముందు అందరూ సమానులే నిరాజ్యాంగంలోని 214 వ సూత్రం నిర్దేశిస్తోంది కాని వాస్తవానికి బిల్లులోని ఈ అంశం ఆచరణలో ప్రస్తుత భౌగోళిక, సాంస్కృతిక తదితర అసమానతలవల్ల పరిమితమై వుండవలసిస్తోంది దన్నారు నిజానికి, ప్రస్తుత అసమానతలను గణనలోకి తీసుకొని కౌలుదారుల, చిన్నకారు రైతులకు సంబంధించి చేసిన వర్గీకరణ (ఇది బిల్లులక్యానికి అనుగుణంగా వుంది) న్యాయమైన వర్గీకరణ అనే తన అభిప్రాయమని ఆయన చెప్పారు

తోటల మినహాయింపు

కనుకాల పరిమితిని నిర్దేశిస్తున్న అంశం నుండి తోటలను మినహాయించడాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, అటువంటి భూములన్నీ బిల్లు నుండి మినహాయించడం ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వు దృష్ట్యా, ఆ యా భూములన్నీ మినహాయించడం సబబా, లేసబబా అన్న విషయం ఆలోచించాలని అడ్వొకేట్ జనరల్ చెప్పారు.

మత సంస్థల క్రింద నున్న ఆస్తులకు యితరత్రా మార్పులేమీ లేవన్నారు

ఆ తర్వాత సభవారు రెవెన్యూ మంత్రి బిల్లు ప్రతిపాదనను ఆమోదించిన తర్వాత క్లాజువారీ చర్చ ప్రారంభించారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

మెడ్యాల్డ్ తరగతుల, జాతికి పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో ప్రత్యేక స్థానాలు కేటాయించే పొడిగింపే విషయం ప్రభుత్వం చాలా శ్రద్ధగా పరిశీలిస్తోందని, జాతీయ న్యాయశాఖల ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా నేడు లోక్‌సభలో చెప్పారు.

మెడ్యాల్డు తరగతులకు జాతికిగల ప్రత్యేక స్థానాల పొడగింపు జనవరి 1960 తో అంతమవుతుంది.

మాస్కోకి మాంట్‌గమరీ ప్రయాణం

లండన్, ఏప్రిల్ 27

ఫీల్డ్ మార్షల్ లార్డ్ మాంట్‌గమరీ ఈనెల రాత్రి విమానంలో మాస్కోకెళ్లారు అనధికార హోదాలో వారు సోవియట్‌లో మూడు రోజులు ఉండి వస్తారు అక్కడ సోవియట్ ఉన్నత నాయకులతో సంభాషణలు జరుపుతారు.

అట్లాంటిక్ కూటమి సాయుధ బలాల ఉపసర్వ సేనాధిపతులలో మంగామరీ ఒకరు. రెండవ ప్రపంచ యుద్ధంలో తూర్పున బ్రిటిష్ సాయుధ బలాల ప్రధాన సేనాధిపతిగా పనిచేశారు.

ప్రజాసభ స్థాయీ సంఘ ఉపాధ్యక్షుడుగా దలైలామా ఎన్నిక

పెకింగ్, ఏప్రిల్ 28

చైనా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షులుగా లీషావ్‌చీ, ఉపాధ్యక్షులుగా 68 ఏళ్ల మదామ్ సన్‌యాట్ సెన్, 78 ఏళ్ల టుంగ్ -పై - వూ (సుప్రీంకోర్టు మాజీ అధ్యక్షుడు,) జాతీయప్రజాసభ స్థాయీ సంఘ అధ్యక్షులుగా మార్షల్ చూలేల ఎన్నికతో పాటు, స్థాయీసంఘానికి పదహారుగురు ఉపాధ్యక్షుల ఎన్నిక కూడా జరిగింది ఈ ఉపాధ్యక్షులలో పంచన్ లామా, దలైలామాలు కూడా ఉన్నారు. పంచన్ లామాకు 1,152 ఓట్లు, దలైలామాకు 1,108 ఓట్లు వచ్చాయి

దలైలామా మునుపటి స్థాయీసంఘ ఉపాధ్యక్షులలోకూడా ఒకరుగా ఉండేవారు.

కావలెను

కాశ్మీర్ ఎంబ్రాయిడరీగల అంగవస్త్రములు అమ్మకమునకు పార్టు టైమ్ ఏజంట్లు కావలెను. కాంటాక్టు వివరాలు ఉచితం.

WESTERN TEXTILES, Ludhiana (101)

కనపడుటలేదు

నా తండ్రిగారయిన నెక్కంటి వీరయ్యగారు పదిరోజుల నుండి కనిపించుటలేదు. వయసు 60, 65 సంవత్సరాలు. సలుపు జాడతెలిసిన క్రింది అడ్రస్‌కు తెలుప ప్రార్థన.

నెక్కంటి సుబ్బారావు, గుంటుకోడూరు, పొటూరు (పోస్టు), కృష్ణాజిల్లా.

చీకటిలో మీ సహవాసి

ఎస్ట్రెలా బ్యాటరీలు

మీ బేటరీ లైటు సమ్మకముగా మెయిగుటకు ఎల్లప్పుడూ ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి అది చాలాకాలము వరకు ఎక్కువ ప్రకాశవంతమైన మెయిగునిచ్చును.

ISI

ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్

బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

సంపాదకవర్గం: కొలాచల శ్రీనివాసరావు, (అధ్యక్షులు) కాళ్రాయప్రోలు కాళోజీరావు, పీఎంకెపి బుర్రా సుబ్రహ్మణ్యశర్మ, కొలాచల శ్రీనివాస రావ